RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 115 మంగళవారం, ఆగస్టు 19, 2025, పేజీలు - 8 వెల : 3/-




# డీఎంకేకు చెక్ పెట్టేందుకు బీజేపీ సరికొత్త వ్యూహం



**న్యూఢిల్లీ :** కౌన్ బనేగా నెక్స్ట్ ఉపరాష్ట్రపతి అనే డైలమాకు తనదైన స్టయిల్‌లో ఫుల్‌స్టాప్ పెట్టింది మోదీ మంత్రాంగం. అన్ని కోణాల్లో ఆలోచించి, అన్ని సామాజిక సమీకరణాల్ని వర్కవుట్ చేసి కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరును ఖరారు చేసింది. ఇదే గ్యాప్‌లో పొలిటికల్ ఈక్వేషన్లను బేరీజు వేసుకుని తన్ను తాను శాటిస్‌ఫై చేసుకుంది. ఇందుకోసం బీజేపీ అమలుచేసిన ప్లాన్ ఏంటంటే 'ఆపరేషన్ కొంగునాడు!' అనారోగ్య కారణాల వల్ల తప్పుకుంటున్నా అంటూ సడన్‌గా కుర్చీ దిగి ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా సమర్పించిన జగదీప్ ధన్‌ఖడ్.. దేశవ్యాప్తంగా ఒక పొలిటికల్ సెన్సేషన్‌కి తావిచ్చారు. తప్పుకున్నారా, తప్పించారా అనే చర్చ ఒకవైపు, ఆయనతో ఖాళీ ఐన వైస్‌ప్రెసిడెంట్ పోస్టును ఎవరితో భర్తీ చేస్తారు అనే చర్చ మరోవైపు రాజకీయ రచ్చను రేపింది. ఆదివారం ప్రధాని మోదీతో పాటు పార్టీ అగ్రనేతలు నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్న బీజేపీ పార్లమెంటరీ బోర్డ్ సమావేశం ఓ నిర్ణయం తీసుకుని, ఈ చర్చను మరో మలుపు తిప్పేసింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై సుదీర్ఘంగా చర్చించిన నేతలు తమిళ బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ పేరును ఫైనల్ చేశారు. ప్రధాని మోదీని కలిసిన రాధాకృష్ణన్‌కాగా.. ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తన పేరును ప్రకటించిన తర్వాత.. సీపీ రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు.. ఈ సందర్భంగా మోదీకి సీపీ రాధాకృష్ణన్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇద్దరూ కాసేపు పలు విషయాలపై చర్చించారు. చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఖరారు కాగానే, గవర్నర్ పదవికి రాజీనామా చేసి మహారాష్ట్ర రాజ్‌భవన్‌కు గుడ్‌బై చెప్పేశారు. గతంలో ఆయన 18 నెలల పాటు ఝార?ండ్ గవర్నర్‌గా చేశారు. తెలంగాణ, పాండిచ్చేరి ఇన్‌చార్జి గవర్నర్‌గా ఉన్నారు. అంతకుముందు రెండుసార్లు కోయంబత్తూరు ఎంపీగా గెలిచి పార్లమెంటు మెట్లెక్కారు. మూడేళ్ల పాటు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా చేసిన అనుభవం కూడా ఉంది. అప్పట్లో 93 రోజుల పాటు రథయాత్ర చేసి పార్టీ అధిష్టానం గుడ్‌లుక్స్‌లో పడ్డారు. తమిళనాడు కేంద్రంగా పొలిటికల్ ఎక్సర్‌సైజ్కట్‌చేస్తే, మళ్లీ ఇన్నాళ్లకు తమిళనాట రాజకీయ చక్రం తిప్పే బాధ్యతను పరోక్షంగా ఆయనకు కట్టబెట్టింది హైకమాండ్. అదెలాగంటే, ప్రస్తుతం తమిళనాడు కేంద్రంగా పొలిటికల్ ఎక్సర్‌సైజ్ చేస్తోంది బీజేపీ. త్వరలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటడమే లక్ష్యంగా అన్నాడీఎంకేతో కలిసి పావులు కదుపుతోంది. మదురైలో మురుగన్ మానాడు, తర్వాత చోళ రాజేంద్రుడి సహస్రాబ్ది ఉత్సవాల్లో మోదీ పార్టిసిపేషన్.. ఇలా తమిళనాట అన్ని రకాల ఓటుబ్యాంకుల్ని ప్రసన్నం చేసుకుంటోంది బీజేపీ. ఇప్పుడు అటువంటిదే మరో ట్రంప్‌కార్డ్‌ను బైటికి తీసిందా? రాధాక్రిష్ణన్ ఎంపిక వెనుక పెద్ద స్కెచ్చే ఉందా?

## డిలీటైన ఓటర్ల పేర్లు వెల్లడించిన ఈసీ

**న్యూఢిల్లీ:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణక్రింద 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అయితే ఆ 65 లక్షల మంది ఓటర్ల పేర్లను ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం రిలీజ్ చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ ఓటర్ల జాబితాను రిలీజ్ చేశారు. ఆగస్టు 19వ తేదీలోగా డిలీట్ అయిన పేర్లను వెల్లడించాలని సుప్రీం ఆదేశించింది. ఆగస్టు 22వ తేదీలోగా ఆ నివేదికను కోర్టు ముందు సమర్పించాలని సుప్రీం పేర్కొన్నది. సవరించిన ఓటర్ల జాబితాలో.. ఆబ్‌సెంట్, షిఫ్ట్, డెడ్ ఓటర్లు ఉన్నారు. ఏఎస్డీ జాబితాను రోహతాస్, బెగుసురాయి, అర్వాల్ పోలింగ్ బూత్‌ల్లో ప్రదర్శించినట్లు బీహార్ సీఈఓ తెలిపారు.




## ఓటరు జాబితా సవరణ ఓట్ల చోరీకి నూతన ఆయుధం



**న్యూఢిల్లీ:** ఓట్ల చోరీవ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. బీజేపీ , కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కొద్ది రోజులుగా సంచలన ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటరు జాబితాను సవరించి, పౌరుల ఓటు హక్కును దోచుకుంటున్నారని ఆరోపిస్తూ 'ఓట్ అధికార్ యాత్ర' పేరుతో యాత్ర చేపడుతు న్నారు. ఈ యాత్ర రెండో రోజు సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా అభివర్ణించారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. 'ఒక వ్యక్తి, ఒక ఓటు' సూత్రాన్ని పరిరక్షిస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ఓట్ల చోరీకి కొత్త ఆయుధం. దీనికి ఆధారమే ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తులు. వారంతా 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేశారు. కానీ, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే సమయానికి వారి గుర్తింపు, ఉనికి భారత ప్రజాస్వామ్యం నుంచి తుడిచిపెట్టుకుపోయింది' అని రాహుల్ గాంధీ తన పోస్టులో రాసుకొచ్చారు. బీహార్‌లో చర్యల తర్వాత తమ పేర్లను ఓటర్ల లిస్టు నుంచి తొలగించినట్లు వారు తనతో చెప్పినట్లు రాహుల్ గాంధీ తన వాట్సాప్ ఛానెల్‌లోని పోస్ట్‌లో తెలిపారు. వారి పేర్లను కూడా అందులో ప్రస్తావించారు.

## బహుజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనింగ్ పేరుతో ఖిలాషాపూర్ కోట చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. (సోమవారం) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్? జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటుకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటపై కుట్రలు చేసిందని.. ఆనాడే కోటపైకి వెళ్లి దాన్ని కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దే నాయకత్వాన్ని గాంధీ కుటుంబం అందించిందని చెప్పుకొచ్చారు రేవంత్ రెడ్డి. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్ర నిర్వహించారని పేర్కొన్నారు. ఆ సందర్భంగా కులగణన చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారని, గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలాశాసనమే అని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో తాము చేసి చూపించామంటూ గర్వంగా చెప్పారు సీఎం. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కుల గణన చేసి చూపించామని ధీమా వ్యక్తం చేశారు. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా ఉందని తేల్చామని తెలిపారు. విద్య, ఉద్యోగ, ఉపాధితోపాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు చట్టాలు కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారిందని, అందుకే దాన్ని సవరిస్తూ చేసిన ఆర్డినెన్స్ గవర్నర్‌కు పంపితే ఆయన రాష్ట్రపతికి పంపారని వెల్లడించారు. 5 నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా సైతం చేశామని పేర్కొన్నారు.

## దొంగ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు

**హైదరాబాద్,:** డీఎస్సీ- 2024 స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో అధికారులు ఎందుకు జాప్యాన్ని పాటిస్తున్నారో అర్థం కావడం లేదని బాధితుల అసోసియేషన్ ఆందోళన వ్యక్తంచేసింది. 393మంది క్రీడాకారుల నిర్ధారణకు తొమ్మిది నెలలా..? అంటూ ప్రశ్నించింది. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డీఎస్సీ-24 ఎస్జీటీ స్పోర్ట్స్ కోటా బాధితుల అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ కుమారస్వామి శాట్స్, విద్యాశాఖ అధికారుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. తుది లిస్టు కోసం శాట్స్ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.


## ప్రజలకు ప్రయోజనకరంగా ప్రవర్తించండి

### ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హెచ్చరిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 18 :** లోక్‌సభ సోమవారం రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు 2025. అయితే, ఈ సందర్భంగా ప్రతిపక్ష ఎంపీలు లోక్ సభలో తీవ్ర గందరగోళం సృష్టించారు. ఒక దశలో నిరసనలు, నినాదాలు మిన్నంటడంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా విపక్ష సభ్యుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు దూసుకు రావడంపై లోక్ సభ స్పీకర్ మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించకుండా ఉండాలని కోరారు. సభను ఉద్దేశించి బిర్లా మాట్లాడుతూ.. 'మీరు నినాదాలు చేస్తున్న ఎనర్జీతో ప్రశ్నలు అడిగితే, అది దేశ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడకు పంపలేదు. ప్రభుత్వ ఆస్తులను నాశనం చేసే అధికారం ఏ సభ్యునికీ లేదని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. అదే సమయంలో హెచ్చ రిస్తున్నాను' అని స్పీకర్ అన్నారు. ఎంపీల తీరు ఇలాగే కొనసాగితే, తాను 'నిర్ణయాత్మక నిర్ణయం' తీసుకోవలసి ఉంటుందని స్పీకర్ హెచ్చరించారు. 'మీరు ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడానికి ప్రయత్నిస్తే, నేను కొన్ని నిర్ణయాత్మక నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. దేశ ప్రజలు మిమ్మల్ని చూస్తారు. అనేక అసెంబ్లీలలో ఇటువంటి ఘటనలకు సభ్యులపై చర్యలు తీసుకున్నారు. నేను మిమ్మల్ని మళ్ళీ హెచ్చరిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడానికి ప్రయత్నిం చవద్దు. ఇది మీకు నా అభ్యర్థన' అని బిర్లా అన్నారు. సభ ప్రారంభం కాగానే ముందుగా, ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ సభ్యులు.. త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకంగా పార్లమెంటు ప్రాంగణంలో తమ నిరసనను కొనసాగించారు. (ఆదివారం) ఎన్నికల కమిషన్ ఈ ఆరోపణలపై స్పష్టత ఇచ్చినప్పటికీ ఇండియా కూటమి సభ్యులు నిరసన కొనసాగిస్తూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించడంతో స్పీకర్ పై విధంగా స్పందించారు.

## అభివృద్ధిని ప్రచారం చేసే బాధ్యత సోషల్ మీడియా వారియర్లదే : మంత్రి ఉత్తమ్



**కోదాడ :** కాంగ్రెస్ ప్రభుత్వం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో వందల కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి గురించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్లదేనని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో రెండు నియోజకవర్గాల సోషల్ మీడియా వారియర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు నియోజకవర్గాలలో దవాఖానలు, రోడ్లు, సాగు నీరు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఎత్తిపోతల పథకాలు తదితర అభివృద్ధి పనులపై ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా, వాట్సాప్‌లలో పోస్టులు పొందుపర్చి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించే విధంగా సోషల్ మీడియా వారియర్లు కృషి చేయాలన్నారు. నిబద్ధతగా పనిచేసే సోషల్ మీడియా వారియర్లకు సంపూర్ణ గౌరవం, గుర్తింపుతోపాటు తగిన సాయం కూడా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా శ్రీధర్ రామస్వామి బాధ్యత వహిస్తారని మంత్రి చెప్పారు. తటస్థ ఓటర్లు సహాయక సంఘాలు, వాట్సాప్ గ్రూపులు, చానళ్లు సృష్టించి వారికి మన పోస్టులు చేరేవిధంగా చూడాలని సూచించారు. అదేవిధంగా తప్పుడు ప్రచారాలను ఖండించాలని, వాస్తవ పోస్టులను పొందుపరచాలని తెలిపారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు 600 పోలింగ్ బూతులకు సోషల్ మీడియా వారియర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. సెప్టెంబర్ 15న తిరిగి సమావేశం నిర్వహిస్తామని, బాధ్యతగా పనిచేసే వారియర్లకు గుర్తింపు కార్డులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు సోషల్ మీడియా వారియర్లు పాల్గొన్నారు.

## హరీశ్ రావు ప్రెస్‌మీట్ ఎఫెక్ట్.

### నీటిని విడుదల చేసిన అధికారులు



**హైదరాబాద్ :** కృష్ణా, గోదావరి నీళ్లు సముద్రం పాలైతుంటే రేవంత్ రెడ్డి కనులప్పగించి చూస్తున్నాడు . కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని చెప్పిన మీ అబద్ధాన్ని నిజం చేసేందుకే మోటార్లను ఆన్ చేయడం లేదా..? రేవంత్ రెడ్డి అని సిద్ధిపేట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారని తెలిసిందే. వరద నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లు, చెరువులు నింపితే యాసంగిలో లక్షల ఎకరాల పంట పండుతుంది. వెంటనే మోటార్లను ఆన్ చేసి రోజుకి రెండు టీఎంసీలు నీళ్లు మిడ్ మానేరుకు, అక్కడినుండి మిగతా రిజర్వాయర్లకు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కాళేశ్వరం మోటార్లను కక్షపూరితంగా పనికిరాకుండా చేయాలని రోజుకు రెండుసార్లు ఆన్ ఆఫ్ చేస్తున్నారు. వెంటనే మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలి.. లేదంటే రైతులతో వేలాది మందిగా కదిలి వచ్చి మేమే మోటార్లను ఆన్ చేస్తామని ప్రభుత్వాన్ని హరీశ్ రావు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రైతుల కోసం మోటార్లు ఆన్ చేస్తామని హెచ్చరించగానే కాంగ్రెస్ సర్కారు దిగొచ్చింది. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్లోకి నీళ్లు విడుదల చేయకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి లేఖలో స్పష్టం చేసిన హరీశ్ రావు.. మరోవైపు కాళ్లేశ్వరం రిజర్వాయర్లను ఖాళీగా పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డికి సవాళ్లు విసిరారు. వరుస హెచ్చరికలకు తలొగ్గిన ప్రభుత్వం అన్నపూర్ణ, రంగనాయక సాగర్ రిజర్వాయర్లలోకి ఈ రోజు ఉదయాన్నేఅధికారులు హుటాహుటిన నీటి ఎత్తిపోతలు ప్రారంభించారు. మొక్కుబడిగా కాకుండా రిజర్వాయర్లు పూర్తిగా నిండే వరకు నీటిని ఎత్తిపోయాలని ప్రభుత్వానికి హరీష్ రావు సూచించారు. తమ పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని దిగొచ్చేలా చేసిన హరీశ్ రావుకు రైతాంగం అంతా కృతజ్ఞతలు తెలిపింది

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

### తొమ్మిది గేట్లను ఎత్తిన అధికారులు



**శ్రీశైలం :** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద పెరుగుతున్నది. దాంతో అధికారులు తొమ్మిది గేట్లను పది అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2,74,697 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. జూరాల, సుంకేశుల నుంచి పెద్ద ఎత్తున వరద కొనసాగుతున్నది. దాంతో అధికారులు దిగువకు 3,05,553 క్యూసెక్కులు వదులుతున్నారు. దాంతో వరద నాగార్జున సాగర్ వైపు వెళ్తున్నది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.70 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 197.4617 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది.

## రామంతాపూర్ ఘటనలో మృతులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా




**హైదరాబాద్:** రామంతాపూర్ ఘటనలో మృతి చెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నాలుగు తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారు. నాలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు.

## అమరావతికి కొత్త రూపం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



**అమరావతి,ఆగస్టు18:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ఏపీ సచివాలయంలో (సోమవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన విషయాలను మీడియాకు మంత్రి నారాయణ వెల్లడించారు. భూముల కేటాయింపు విషయంలో మంత్రివర్గ ఉపసంఘం తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీలో ఆమోదముద్ర వేశామని తెలిపారు. వీటిని ఈనెల 21వ తేదీన జరిగే కేబినెట్ భేటీలో వీటి20వేల మందికి ఉద్యోగాలు. మంగళగిరిలో గ్లోల్డ్ క్లస్టర్, జమ్స్ అండ్ జ్యూలరీ పార్కు కోసం 78 ఎకరాల్లో రూ. 5000 కోట్ల పెట్టుబడులు , 20వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుం టున్నామని స్పష్టం చేశారు. అసైనీలకు తిరిగి సర్టిఫికెట్లు ఇచ్చిన వారికి గతంలో పట్టా, అసైనీ అని రాసి ఇచ్చేవారని... దానిలో అసైనీ పదాన్ని తీసేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని పేర్కొన్నారు మంత్రి నారాయణ.

# అదృశ్య ఆయుధంగా జియోస్పేషియల్ టెక్నాలజీ



- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఇస్రో మాజీ శాస్త్రవేత్త వై.పద్మజ



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఆధునిక యుద్ధంలో జియోస్పేషియల్ టెక్నాలజీని 'అదృశ్య ఆయుధం'గా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ సీనియర్ శాస్త్రవేత్త, ట్రిబుల్ ఐటీ పీహెచ్ డీ స్కాలర్ వై.పద్మజ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'జియో–స్పేషియల్ ఆపరేషన్స్, రిమోట్ సెన్సింగ్ యొక్క అనువర్తనాలు' అనే అంశంపై సోమవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు.అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, జియోస్పేషియల్ సాంకేతికత శత్రు స్థావరాలు, అక్కడి భూభాగ పరిస్థితులు, నిర్దిష్ట లక్ష్యాలను ఛేదించే ప్రణాళికలను రచించడానికి తోడ్పడుతుందని చెప్పారు. జియో భూమిని సూచిస్తుందని, స్పేషియల్ అనేది భూమిపై ఉన్న వస్తువుల రేఖాగణిత లక్షణాలను సూచిస్తుందన్నారు. నిర్ణయం తీసుకోవడం, ట్రాఫిక్ నిర్వహణ, పట్టణ–మౌలిక సదుపాయాల ప్రణాళిక, హిమానీనద పర్యవేక్షణ, ఎడారీకరణ, అటవీ నిర్మూలన అధ్యయనాలు, కాలుష్య ట్రాకింగ్, సరిహద్దు నిఘా, సముద్ర భద్రతలో జియోస్పేషియల్ టెక్నాలజీల కీలక పాత్రను ఆమె వివరించారు.రియల్ టైమ్ జియోస్పేషియల్ మ్యాపింగ్ ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీ, రైడ్–షేరింగ్ ప్లాట్ ఫాముల వంటి ఆధునిక అనువర్తనాలకు శక్తినిస్తుందని పద్మజ తెలిపారు. లాజిస్టిక్స్ కంపెనీలు తమ రవాణా మార్గాలను మెరుగుపరచడానికి, ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి జియోస్పేషియల్ విశ్లేషణలను ఎలా ఉపయోగిస్తాయో ఆమె వివరించారు.1957 నుంచి అంతరిక్ష శిథిలాల సవాళ్ల గురించి పద్మజ ప్రస్తావిస్తూ, వాటిని సరిగా నిర్వహించకపోతే, అవి భవిష్యత్ అంతరిక్ష కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తాయని హెచ్చరించారు. జూలై 30న శ్రీహరికోట నుంచి ఇస్రో జీఎస్ఎల్వీ–ఈ16 ద్వారా జరిగిన ఉపగ్రహ ప్రయోగం గురించి, మానవ జీవితాన్ని, ప్రపంచ స్థిరత్వాన్ని గణనీయంగా పెంచుతున్న ఇతర కమ్యూనికేషన్, రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల గురించి ఆమె విద్యార్థులకు విడమరిచి చెప్పారు. ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ఈ ఆతిథ్య ఉపన్యాసం ముగిసింది.తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, సత్కరించడంతో పాటు విద్యార్థులకు పరిచయం చేశారు.

# అలుగు పారిన అక్కమ్మ చెరువు



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు జలకలను సంతరించుకున్నాయి. జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని అక్కమ్మ చెరువు భారీ వర్షాలకు సోమవారం ఉదయం అలుగు పారింది. ఊట్ల చెరువు, వావిలాల పీర్ల చెరువు లు కూడా అలుగులు పారాయి. జిన్నారం శివారులోని రాయని చెరువు భారీ వరద నీరు చేరడంతో నిండుకుండలా మారింది. అలుగు పారెందుకు సిద్ధమైంది. వర్షాల కారణంగా చెక్ డ్యాములు వాగులు వంకలు జలకలతో కలకలలాడుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో ప్రజలు రైతులు గంగమ్మ తల్లికి హారతులు పట్టి పూజలు చేశారు. వర్షాలతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడు పంటలు సమృద్ధిగా పండుతాయని రైతన్నలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా మండల స్థాయి టీ.ఎల్.ఎం-మేళా నిర్వహణ

- ఎన్.శంకర్‌మండల విద్యాధికారి








**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోసోమవారం రోజున రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాల మరియు రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలల సముదాయంలో మండల స్థాయి టి.ఎల్.ఎం(ఉపాధ్యాయుల బోధనోపాకరణాల) మేళాను ఘణంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బోధించే తెలుగు, ఇంగ్లీష్, గణితం మరియు ఈ.వీ.ఎస్ సబ్జెక్టుల వివరించడానికి టీచర్స్ ఉపయోగించే వివిధ రకాల భోధనోపకరణాలను ప్రదర్శించడం జరిగిందని, మండలంలోని 55 పాఠశాలల టీచర్స్ వివిధ రకాల బోధనోపకరణాలు తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించడం జరిగిందని, వీటిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 10 పాఠశాలలను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఎన్.ఓ సుధాకర్ కాంప్లెక్స్ హెచ్.ఎం లు జయసుధ వినయకుమార్,రాజశ్రీ, నిజాముద్దీన్, వివిధ పాఠశాలల హెచ్.ఎంలు, టీచర్స్ మరియు సిఆర్పిలు పాల్గొన్నారు

# వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి – డిసిపి సురేష్ కుమార్

**కూకట్ పల్లీ ఆగస్టు 18 ( వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లీ పరిధిలోని ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో సోమవారం కూకట్ పల్లీ, కె పి హెచ్ బి అల్లాపూర్ బాచుపల్లి జగద్గిరి గుట్ట జీడిమెట్ల బాలానగర్ సనత్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గణేష్ మండప ఉత్సవ నిర్వాహకులతో సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్ కూకట్ పల్లీ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్, సమావేశంలో బాలానగర్ డీసీపీ మాట్లాడుతూ ఆగస్టు 27న ప్రారంభమయ్యే వినాయక నవరాత్రుల ఉత్సవాలను శాంతియుత ప్రశాంతత వాతావరణం జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసువారి నుండి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని రోడ్డుకు అడ్డంగా మండపాలు ఏర్పాటు చేయరాదని విద్యుత్ శాఖ నుంచి అనుమతి తీసుకుని కనెక్షన్ తీసుకోవాలని మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు



చేసుకోవాలని డీజీలకు ఎలాంటి అనుమతి లేదని పోలీసు సూచనల మేరకు జాగ్రత్తలు పాటించాలని 24 గంటలు పోలీస్ బంధ బస్ పటిష్టంగా ఏర్పాటు చేస్తామన్నారు గణేష్ నిమజ్జనం శోభయాత్రలో ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని అన్ని శాఖల అధికా రులు కలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ



సత్యనారాయణ కూకట్ పల్లీ బాచుపల్లి కె పి హెచ్ బి అల్లాపూర్ జగదిరిగుట్ట జీడిమెట్ల బాలానగర్ సనత్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్లు కూకట్ పల్లీ మూసాపేట్ డి సి లు రెవెన్యూ అధికారు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెచ్ఎండబ్ల్యూఎస్ ఫైర్ డిపార్ట్మెంట్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అగ్రికల్చర్ ట్రాఫిక్ పోలీసు వారు వివిధ శాఖల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో నీట మునిగిన పలు కాలనీలు



- ఇల్లాళ్లకి చేరిన వర్షం నీరు.
- హల్దీవాగు ఉగ్రరూపం. అప్రమత్తంగా ఉండాలన్న : కలెక్టర్ రాహుల్ రాజ్

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** గడిచిన 72 గంటల్లో అతి బారీ వర్షాలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్ష%శీ% తూప్రాన్ పట్టణంలో అత్యధికంగా 179.5 గా వర్షపాతం నమోదయ్యింది దింతో తూప్రాన్ పట్టణంలోని ఎబి కాలనీ, గాయత్రి నగర్ కాలనీలు నీట మునిగి



పలు కాలనీలు ఇళ్లల్లోకి వర్షం నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టణ వాసులు, చెరువులు,వాగులు నిండి పొంగుతున్నాయి.రానున్న 48 గంటల్లో కూడా బారి నుండి అతీ బారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.సోమవారం నాడు తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ దగ్గర హాల్దీ వాగు ఉగ్రరూపం దాల్చింది.దీనితో అక్కడికి చేరుకున్న కలెక్టర్ స్థానిక అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కురిసిన వర్షాలకు అన్ని వాగులు పొంగి పొర్లుతున్నాయి అన్నారు.రాబోయే 48 గంటల్లో కూడా బారి వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు



అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.రాకపోకలు బంద్ అయిన తూప్రాన్, కిష్టాపూర్, వెంకటయ్య పల్లి, గుండ్రెడ్డిపల్లి, నర్సంపల్లి, గౌడిగూడెం, మల్కాపూర్, గ్రామాలకు రాకపోకలు బంద్ కావడంతో ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని అవసరం అత్యవసరం ఐతేనే ఇంటి నుండి బయటికి రావాలని వచ్చిన అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ధ్వంసం అయినా పంటలు, రోడ్లు,ఇల్లు పర్యవేక్షించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. పంటనష్టం ఇతర వివరాలను కూడా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నగేష్, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఇరిగేషన్ ఏఈ అనురాధ, రెవిన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, సంబందింత శాఖ , పాల్గొన్నారు

# మొక్కలు నాటి నిరసన వ్యక్తం చేసిన 8 వ వార్డు కాలనీవాసులు

- అధికారులు మా కాలనీ గుర్తుంచుకొని రోడ్డు వేయండి

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణం హనుమాన్ నగర్ కాలనీ వాసులు రోడ్డుపైన మొక్కలు నాటి నిరసన వ్యక్తం చేశారు అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని మునిసిపాలిటీ టాక్స్ లు కట్టడం జరుగుతున్నదని అన్నారు ఈ రోడ్డు కాలనీవాసులకు ప్రధానమైన రోడ్డు రోడ్డు పరిస్థితి బాగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రతి సంవత్సరం వర్షాల కారణంగా కాలనీవాసులకు ప్రమాదకరంగా మారిన రోడ్డు ఉదా విద్యుత్ తీగలు ప్రమాదకం గా మారిన పరిస్థితి వీధిలైట్లు వెలగకపోవడం మురికి కాలువలు ప్రమాద వశాత్తుగా మారడం కాలనీకి ఇది ఒక పరీక్ష గా మారిందని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# చెరువులు అనుకున్నారా



- కాదు కాలనీలే.
- తూప్రాన్ లో చెరువులని తలపిస్తున్న కాలనీలు.
- సహాయక చర్యలు చేపట్టలని కాలనీ వాసుల ఎదురుచూపులు

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** గడిచిన 72 గంటల్లో అతి బారీ వర్షాలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం తూప్రాన్ పట్టణంలో అత్యధికంగా 179.5 గా వర్షపాతం నమోదయ్యింది దింతో తూప్రాన్ పట్టణంలోని ఎబి కాలనీ, గాయత్రి నగర్ కాలనీలు నీట మునిగి పలు కాలనీలు ఇళ్లల్లోకి వర్షం నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టణ వాసులు, చెరువులు,వాగులు నిండి పొంగుతున్నాయి. రానున్న 48 గంటల్లో కూడా బారి నుండి అతీ బారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.సోమవారం నాడు తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ దగ్గర హాల్దీ వాగు ఉగ్రరూపం దాల్చింది.దీనితో అక్కడికి చేరుకున్న కలెక్టర్ స్థానిక అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కురిసిన వర్షాలకు అన్ని వాగులు పొంగి పొర్లుతున్నాయి అన్నారు. రాబోయే 48 గంటల్లో కూడా బారి వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రాకపోకలు బంద్ అయిన తూప్రాన్, కిష్టాపూర్, వెంకటయ్య పల్లి, గుండ్రెడ్డిపల్లి, నర్సంపల్లి, గౌడిగూడెం, మల్కాపూర్, గ్రామాలకు రాకపోకలు బంద్ కావడంతో ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని అవసరం అత్యవసరం ఐతేనే ఇంటి నుండి బయటికి రావాలని వచ్చిన అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ధ్వంసం అయినా పంటలు, రోడ్లు,ఇల్లు పర్యవేక్షించి





నివేదిక ఇవ్వాలని తెలిపారు. పంటనష్టం ఇతర వివరాలను కూడా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నగేష్, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఇరిగేషన్ ఏఈ అనురాధ, రెవిన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, సంబందింత శాఖ అధికారులు, పాల్గొన్నారు

# బొల్లారంలో 2 కోట్ల 75 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..



**బొల్లారం,జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీ, శక్తి ఎంక్లేవ్, శ్రీ రామ్ నగర్ కాలనీ, విఘ్నేశ్వర కాలనీ, బీరప్ప బస్తి, జ్యోతి నగర్, మల్లన్న బస్తి, బాలాజీ నగర్, ఓల్డ్ విలేజ్, తదితర కాలనీలలో 2 కోట్ల 75 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని తెలిపారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ పాపన్న

- గోల్కొండ ఖిల్లాపై తెలంగాణ పౌరుషాని చాటిన ధీరుడు పాపన్న : నీలం మధు ముదిరాజ్







**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**పీడిత ప్రజల పక్షాన నిలిచి దళిత, బహుజన వర్గాలకు అండగా నిలబడి బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సోమవారం సర్దార్ పాపన్న జయంతి పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడిగా జన్మించి రాజుల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అని కొనియాడారు.జమీందార్లు, పెత్తందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు, ధనిక వర్గాలకు వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగరేసి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తిని అలవర్చుకుని భవిష్యత్తులో మన హక్కుల సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## అక్షయ సమృద్ధి ఫౌండేషన్ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం విశేష ఆదరణ




**శ్రీ ముల్లంగిరి శ్రీహరి చారి మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ మున్సిపాలిటీ లోని మేడ్చల్ పట్టణంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా నిర్వహిస్తున్న ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం అక్షయ సమృద్ధి ఫౌండేషన్ తరపున నిర్వహిస్తున్న అక్షయ సమృద్ధి వ్యవస్థాపకులు శ్రీ ముల్లంగిరి శ్రీహరించారు అభాగ్యుల ఆకలి తీర్చడమే తన ప్రధాన లక్ష్యమని ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా అనేకులకు ఆకలి తీర్చడమే కాకుండా సమాజంలో ఇలాంటి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు ఆ దేవుడి దీవెనలు ఉంటే ఇంకెన్నో మరిన్ని చేస్తానని ముల్లంగిరి శ్రీహరి చారి పేర్కొన్నారు ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం వల్ల పేదవాళ్ళకి వృద్ధులకు అభాగ్యులకు తన వంతు సాయం చేస్తానని శ్రీమల్లం గారి శ్రీహరి చారి తెలిపారు

## బిఆర్ఎస్ పార్టీలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల చేరిక



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు 20 మంది యువకులు ఆదివారం నాడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. చేరికలో తీగల మహేష్ ,తరుణ్ ,సాయి, సాంబ ,చందు, ప్రశాంత్, నాగరాజు, భాస్కర్, శివకుమార్, మహేష్, భాస్కర్, రవీందర్, పలువురు చేరారు. కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, కనకరాజు, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్, టి.రాజు, సత్యనారాయణ, సదానంద రెడ్డి, గోపాల్, యాదిరెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలంటూ కలెక్టరేట్ ముందు జిన్నారం రైతుల ఆందోళన

**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**తమకు న్యాయం చేయాలని కోరుతూ జిన్నారం రైతులు సోమవారం



కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. నాలుగు సంవత్సరాల సర్వే నెంబర్ 1 లో తమ భూములను తీసుకున్నారని, 600 గజాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని రైతులు ఆరోపించారు. అనంతరం వారు కలెక్టర్ ప్రావీణ్యతకు వినతిపత్రం సమర్పించారు.

# నాగారం లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్, బీజేపీ నాయకులు కౌకుట్ల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “మొగలాయల దౌర్జన్యాలను ఎదిరించి వారి గుండెల్లో సింహ స్వప్నం లా నిలిచిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. గోల్కొండ (గొల్లకొండ) కోటను గెరిల్లా యుద్ధ పద్ధతులతో కైవసం చేసుకుని, తెలంగాణకు స్వాతంత్ర్య శక్తి, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన తెలంగాణ ఛత్రపతిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు.అని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి, వరంగల్‌లో నిర్మించబడబోయే ఎయిర్‌పోర్ట్‌కు మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, ఆయన నిర్మించిన కిలాషాపూర్ కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, నాగారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్, మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బీజేపీ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వరరావు, వల్లాల శ్రీనివాస్ గౌడ్, కర్ర వెంకటేశ్వర్, మాధవరావు, ఎలసాని నాగరాజ్ యాదవ్, చెరుకు కిరణ్ గౌడ్, ఏనుగు మహేందర్ రెడ్డి, రామారం గిరి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రమేష్ ముదిరాజ్, శివరాజ్ యాదవ్ తదితరులు.

# అలుగు పారే మనస్సు మురిసే






**- గుమ్మడిదల,జిన్నారం మండలాలల్లోభారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండి జలకళ**

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గుమ్మడిదల మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని లోని పలు గ్రామాల్లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు జలకళను సంతరించుకున్నాయి. మున్సిపల్ కేంద్రంలోని ఎర్ర చెరువు భారీ వర్షాలకు సోమవారం ఉదయం అలుగు పారింది. చెరువు,కొత్తపల్లి, నల్లవల్లి,మంభాపుర్,కానుకుంట,బొంతపల్లి చెరువు లు కూడా అలుగులు పారాయి. జిన్నారం లోని రాయని చెరువు భారీ వరద నీరు చేరడంతో నిండుకుండలా మారింది. అలుగు పారెందుకు సిద్ధమైంది. వర్షాల కారణంగా చెక్ డ్యాములు వాగులు వంకలు జలకలతో కలకలలాడుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో ప్రజలు రైతులు గంగమ్మ తల్లికి హారతులు పట్టి పూజలు చేశారు. వర్షాలతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడు పంటలు సమృద్ధిగా పండుతాయని రైతన్నలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీశైలం పంచమఠాల్లో విశేష అభిషేకాలు, పుష్పార్చనలు.

**శ్రీశైలం :** లోక కల్యాణార్థం పంచమఠాల్లో సోమవారం ఉదయం విశేష అభిషేకం, పుస్పపుష్పార్చనలు జరిపించారు. మొదట ఘంటామఠంలో ఆ తర్వాత.. భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాల్లో పూజలు కొనసాగాయి. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం ఘంటామఠంలో గణపతికి పూజలు చేశారు. ఆ తర్వాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించారు. శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి.ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను ఉండడం, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తుంటాయి. కొన్ని శతాబ్దాల నుంచి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలో నూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భంలో కలిసిపోగా.. ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలుస్తుంటారు. శిథిలావస్థలో ఉన్న ఈ మఠాల్లో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను



దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు చేపట్టింది. భీమశంకర మఠానికి తగు మరమ్మతులు చేయించింది. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు నిర్వహిస్తూ వస్తున్నారు.అన్న ప్రసాదానికి భారీగా విరాళం శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి కర్నూలుకు చెందిన చిన్న శంకరప్ప రూ.5,00,116 విరాళంగా అందించారు. సంరక్షణ పథకానికి విరాళం రూ.5,00,116 అందించారు. ఈ మొత్తానికి సంబంధి ,ంచిన చెక్కులను ఈవో ఎం శ్రీనివాసరావుకు అందజేశారు.

## హైలెవెల్ వంతెనలు ఏర్పాటు చేయాలని ఆదివాసీల నిరసన దీక్షలు



**తాండూర్ :** మండలంలోని గిరిజన గ్రామాల పరిధిలో హైలెవెల్ వంతెనలు, రోడ్ డ్యాం లు నిర్మించాలని ఆదివాసీ సంఘం నాయకులు సోమవారం తాండూర్ తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ తాండూర్ మండల అధ్యక్షుడు కుర్సెంగ బాబురావు మాట్లాడారు.సింగరేణి చెక్‌పోస్టు నుంచి నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిలో భీమన్న వాగుపై హైలెవెల్ బ్రిడ్జి, లచ్చుగూడ వద్ద మరో బ్రిడ్జి నిర్మించాలని కోరారు. వర్షాల వల్ల దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లు బాగు చేయాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చిన రోజు తాత్కాలిక చర్యలు చేపట్టి వదిలేయడం వల్ల ఆదివాసీ ప్రజానీకానికి ఇబ్బందులు తప్పడం లేదన్నారు.అధికారులు స్పందించి వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోయం సురేష్, నైతం సోము, ఎల్మల శ్రీను, సోయం పర్వత్, రావు, తుమ్రం జంగు, కుర్సెంగ లచ్చు, తొడసం జోగు, పోయం మోతీరాం, తుడుందెబ్బ, రాయ్ సెంటర్, నాయకపోడ్, కొలాం, కౌలవార్, తోటి అనుబంధ సంఘాల ఆదివాసీలు పాల్గొన్నారు.

# ఇదొక 'చెత్త' సర్కారు ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండ పడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు.'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే.. పాలకులు మాత్రం ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లలో బిజీగా ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి విధానాలతో ప్రజలు అల్లడిపోతున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎక్కడ ప్రసంగం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు లేకుండా ఆ ప్రసంగాన్ని పూర్తి చేయ రని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో భవిష్యత్తులో రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పుకొచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ తన పట్టు సాధిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు

# రామంతాపూర్‌లో ఉద్రిక్తత ఆరుకు చేరిన మృతుల సంఖ్య

**హైదరాబాద్:** రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో జరిగిన విషాదంపై విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఆరా తీశారు. సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. 11 కేవీ విద్యుత్ తీగకి టీవీ కేబుల్ కండక్టర్ వైర్ కాంటాక్ట్‌లో ఉందని తెలిపారు. దీంతో టీవీ కేబుల్లో కూడా కరెంట్ పాస్ అవుతోందని పేర్కొన్నారు. ఆ టీవీ కేబుల్ శోభాయాత్రలోని రథానికి తాకి.. రథం మొత్తం కరెంట్ సరఫరా అయ్యిందని చెప్పారు. ఈ ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. తక్షణ చర్యగా ఇక్కడ ఉన్న కేబుల్ వైర్లు అన్నీ తొలగించి.. కిందకు ఉన్న విద్యుత్ తీగలను సరిచేస్తామని చెప్పుకొచ్చారు. రానున్న వినాయక, దుర్గామాత నవ రాత్రుల సందర్భంగా.. నగర వ్యాప్తంగా అన్ని చోట్ల తీగలను సరిచేస్తామని ఆయన వెల్లడించారు.కాగా, విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణమంటూ..



కాలనీ వాసులు రోడ్డెక్కారు. దీంతో రామంతాపూర్‌లో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. గోకులే నగర్ విద్యుత్ షాక్ ఘటనపై స్థానికులు భగ్గుమన్నారు. రామంతాపూర్ రోడ్డుపై బైఠాయించిన కాలనీ వాసులు నిరసన చేపట్టారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఘటన చోటుచేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మృతుల కుటుంబాలకు యాభై లక్షల పరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వహించిన విద్యుత్ శాఖ అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలి అంటూ నినాదాలు చేస్తున్నారు. కాలనీ వాసులు ఆందోళనతో రామంతపూర్ – ఉప్పల్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అయితే ఘనటలో గాయాపడిన నలుగరిలో ఒక వ్యక్తి మృతి చెందారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. గణేష్ అని వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీందో విద్యుత్ షాక్ ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్ని హంగులతో సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్

**జోగులాంబ గద్వాల :** జిల్లాలో రెండు పడక గదుల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేందుకు అన్ని హంగులతో వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సంబంధిత అధికారులతో డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనుల పురోగతిపై సమీక్షించారు.ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను ప్రారంభించే విధంగా మిగిలి ఉన్న అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. పట్టణంలోని దాదర్ పల్లి వద్ద నిర్మించిన 715 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు విద్యుత్,



వారంలో డబుల్ బెడ్‌నీటి కనెక్షన్లు, పెయింటింగ్ పనులలను పూర్తి చేయాలని ఆదేశించారు.నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ పునః పరిశీలించుకుని లబ్ధిదారుల మంజూరు ఉత్తర్వులను సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డీఈ కాశీనాథ్, ఈఈ పీఆర్ దామోదర్, విద్యుత్ శాఖ డీఈ తిరుపతిరావు, కమిషనర్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కూకట్‌పల్లిలో దారుణం, ఇంట్లో ఒంటరిగా ఉన్న పన్నెండేళ్ల బాలిక హత్య



**ఆగస్టు 18:** కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులుకూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన చేరుకున్నారు.పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు.కాగా, చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇలాగే ఉంటే ప్రజలంతా ఎక్కడికక్కడ నిలదీస్తారు జాగ్రత్త రేవంత్ సర్కార్‌ను హెచ్చరించిన హరీశ్‌రావు

**హైదరాబాద్:** బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కాంట్రాక్టర్లు మరోసారి ఆందోళనకు దిగారు. కమీషన్లు ఇచ్చిన బడా కాంట్రాక్టర్లకు బిల్లులు క్లియర్ చేస్తూ.. చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్‌లోని సీఎం రేవంత్ రెడ్డి చాంబర్ ముందు బిల్లుల కోసం నిరసన చేపట్టారు. 20 నెలల్లోనే రూ.2లక్షల కోట్లకుపైగా అప్పులు చేసిన రేవంత్ సర్కార్.. చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా వేధించడం దుర్మార్గమని మండిపడ్డారు.సెక్రటేరియట్‌లో కాంట్రాక్టర్ల ధర్నాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు స్పందించారు. రెండేళ్ల పాలనలో పెండింగ్ బిల్లుల కోసం రెండు సార్లు సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా చేసే స్థితి రావడం దేశంలో ఇదే మొదటిసారి కావచ్చని అభిప్రాయపడ్డారు. మొన్న కమీషన్లు ఇవ్వకపోతే బిల్లులు క్లియర్ చేయడం లేదని కాంట్రాక్టర్లు



సచివాలయంలోని ఆర్థిక మంత్రి కార్యాలయాన్ని ముట్టడించారని తెలిపారు. నేడు అదే సచివాలయం సెకండ్ ఫ్లోర్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ముందు కాంట్రాక్టర్ల మెరుపు ధర్నా చేశారని పేర్కొన్నారు.కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడంలో సీనియారిటీ పాటించకుండా, కమీషన్లు దండుకుంటున్నారు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుందని హరీశ్‌రావు తెలిపారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక స్కాంగ్రేస్ ప్రభుత్వమా అని ప్రశ్నించారు. ఒక మిషన్ లేదు, విజన్ లేదు, కాంగ్రెస్ ప్రభుత్వా నికి ఉన్నది ఒక్కటే.. టార్గెట్ కమీషన్ అని విమర్శించారు. ప్రభుత్వం తీరు ఇలాగే కొనసాగితే ప్రజలంతా ఏకమై ఎక్కడిక్కడ నిలదీస్తారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఆరుగురు బలి



**హైదరాబాద్ :** ప్రభుత్వం, అధికారుల బాధ్యతా రాహిత్యం, నిర్లక్ష్యం కారణంగానే ఎంతో భవిష్యత్ ఉన్న ఆరుగురు యువకులు బలయ్యారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాంతపూర్ లోని గోఖలే నగర్ లో శ్రీ కృష్ణుని శోభాయాత్ర సందర్భంగా విద్యుత్ షాక్ ప్రమాదం జరిగి ఆరుగురు మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, పలువురు నాయకులతో కలిసి మృతుల నివాసాలకు వెళ్ళి బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలను తొలగించాలని స్థానిక ప్రజలు అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని, ప్రమాదం జరిగిన తర్వాత అర్ధరాత్రి ఆఘమేఘాల మీద తొలగించారని ధ్వజమెత్తారు. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించి ఉంటే ఈ ప్రమాదం జరిగేదా? అని ప్రశ్నించారు. యువకుల కుటుంబాల్లో తీరని విషాదంనింపిన పాపం ఈ ప్రభుత్వానిది కాదా ? అని ప్రశ్నించారు. ఎంతో భవిష్యత్ కలిగిన యువకులకు 5లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించి తిరిగి తీసుకురాలేని ప్రాణాలకు వెలకడతారా అని నిలదీశారు.ఇప్పటి వరకు ఒక్క మంత్రి కూడా సంఘటన స్థలానికి రాకపోవడం బాధాకరమన్నారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఒక వైపు భారీ వర్షాలు ఉన్నాయని ప్రభుత్వం ప్రకటిస్తూనే అందుకు అనుగుణంగా ప్రభుత్వం, అధికారులు అవసరమైన చర్యలు తీసుకోలేదన్నారు. ఈ ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. ఎప్పుడు ఏం చేయాలి.. ఏం చర్యలు తీసుకోవాలనే విషయాలపై ఈ ప్రభుత్వంకు కనీస అవగాహన లేకుండా పోయిందని చెప్పారు.

# ఆ కేసులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి షాక్ ఇచ్చిన హైకోర్టు నోటీసులు జారీ

**హైదరాబాద్:** తెలంగాణ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. ఓబులాపురం మైనింగ్ కేసులో నోటీస్ జారీ చేసింది. అప్పుడు గనుశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డితో పాటు.. పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంకు కూడా నోటీసులు వచ్చాయి. వీరు ఈ కేసులో 8,9 నిందితులుగా ఉన్నారు. వీరిద్దరిని నిర్దోషులుగా ప్రకటిస్తూ మే 6వ తేదీన నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు ఇవ్వగా.. దీనిని సవాల్ చేస్తూ సీబీఐ.. హైకోర్టులో అప్పీలు చేసింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఓబులాపురం మైనింగ్ కేసులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , మాజీ ఐఏఎస్ అధికారి కృపానందంలను నిర్దోషులుగా ప్రకటిస్తూ మే నెలలో నాంపల్లి సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పుపై సీబీఐ హైకోర్టులో అప్పీలు దాఖలు చేసింది. ఈ కేసులో వీరిద్దరికి శిక్ష విధించాలని సీబీఐ తన పిటిషన్‌లో కోరింది. ఆసక్తికరంగా.. ఈ కేసు విచారణ నుంచి జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి తప్పుకున్నారు. గతంలో నిందితుల్లో ఒకరి తరఫున తాను వాదనలు వినిపించినందున ఈ కేసును విచారించలేనని ఆయన తెలిపారు. ఇప్పుడు మరో న్యాయమూర్తి ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించారు.మంత్రిగా అనుమతులు. .అంతరగం గమ్మ కొండల్లో మైనింగ్ లీజులు



కట్టబెట్టడంలో సబితా ఇంద్రారెడ్డి, కృపానందంల పాత్ర ఉందని సీబీఐ తన అప్పీలులో పేర్కొంది. వీరు కీలక పాత్ర పోషించడం వల్లే ఓబులాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) అక్రమంగా 29.32 లక్షల టన్నుల ఖనిజాన్ని తరలించిందని సీబీఐ ఆరోపించింది. కృపానందం 2005 నవంబర్‌లో ఓఎంసీకి తాత్కాలిక లీజు మంజూరు చేశారని.. దీనికి అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి ఆమోదం తెలిపారని వివరించింది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రమణియన్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను సీబీఐ కోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్దోషులుగా ప్రకటించిందని సీబీఐ వాదించింది. బెయిల్‌పై గాలి జనార్దన్ రెడ్డి.సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు సబితా ఇంద్రారెడ్డి, కృపానందానికి కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీ ఖాన్, వీడీ రాజగోపాల్లకు ఏడేళ్ల జైలు శిక్ష, జరిమానాను నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో విధించింది. అయితే.. తాజాగా గాలి జనార్దన్ రెడ్డితో పాటు మిగతా నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మరిన్ని విచారణలు, కోర్టులో జరిగే వాదనలు కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయి.

# జాతీయ రహదారిపై బోల్తాపడ్డ పప్పు దినుసుల లారీ

**తాండూర్ :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం జాతీయ రహదారిపై లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి నష్టం జరుగలేదని పోలీసులు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని మాచర్ల నుంచి చత్తీస్‌గఢ్ రాష్ట్రం జబల్‌పూర్‌కు వెళ్తున్న కందిపప్పు లారీ డ్రైవర్ తాండూర్ పెట్రోల్ బంక్ సమీపం హోటల్ వద్ద భోజనానికి ఆపుతున్న క్రమంలో లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తాపడింది.



విషయం తెలుసుకున్న తాండూరు ఎస్సై కిరణ్‌కుమార్ , పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెల్లడించారు.

# చదివింది టెన్త్ క్లాస్ నడిపేది సరోగసీ సెంటర్

**మేడ్చల్ :** చదివింది 10 క్లాస్. పదిసార్లు తానే ఎగ్ డొనేట్ చేసింది. రెండు సార్లు సరోగసీ మదర్ అవతారం ఎత్తింది. అద్దె గర్భం దాల్చి బిడ్డలకు జన్మనిచ్చి, ఒరిజినల్ పేరెంట్స్ చేతుల్లో పెట్టింది. ఈ కష్టాలన్నీ ఎందుకు అనుకుందో ఏమో తానే సొంత దుకాణం పెట్టింది. ఫెర్టిలిటీ సెంటర్లకు ఎగ్ డోనర్లను సప్లయ్ చేయడం, గర్భాన్ని అద్దెకు ఇచ్చే మహిళలను కూడా తానే సప్లయ్ చేయడం మొదలుపెట్టింది. మేడ్చల్‌లో ఈ ఇల్లీగల్ దందాను కుటీర పరిశ్రమలా నడుపుతున్న లక్ష్మీ కేసులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.మేడ్చల్ సరోగసి కేసులో విస్తుపోయే అంశాలు వెలుగు చూస్తున్నాయి. లక్ష్మిపై 318(4),61(2) యాక్ట్ కింద రెండు కేసులు,యాక్ట్ కింద మరో రెండు కేసులు, సరోగసీ యాక్ట్ కింద ఇంకో 4 కేసుల నమోదు చేశారు పోలీసులు. ఆగస్టు 14న పక్కా సమాచారంతో సరోగసి జరుగుతున్న ఓ ఇంట్లో సోదాలు చేసినట్లు వెల్లడించారు. సోదాల సమయంలో సరోగెంట్ తల్లులతోపాటు వివిధ ఫెర్టిలిటీ హాస్పిటల్స్‌కు చెందిన డాక్యుమెంట్స్‌ని గుర్తించినట్లు లో పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో సూత్రధారి లక్ష్మితోపాటు ఆమె కొడుకును పోలీసులు అరెస్ట్ చేశారు.టీవీ9 చేతికొచ్చిన లో విస్తుపోయే విషయాలున్నాయి. మొదట్లో నిందితురాలు లక్ష్మీ ఏజెంట్‌గా పనిచేసినట్లు లో పేర్కొన్నారు పోలీసులు. మొదట్లో



తానే ఎగ్ డొనేట్ చేసేది. సరోగేట్ మదర్ అవతారం కూడా ఎత్తింది. భారీగా డబ్బు సంపాదించాలంటే ఇలా లాభం లేదనుకుని, మేడ్చల్‌లో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని, అందులో తన సొంత దుకాణం షురూ చేసింది. ఫెర్టిలిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటేడ్ పేరుతో ఫెర్టిలిటీ సెంటర్లతో తనకు ఉన్న కాంటాక్ట్స్‌ను ఉపయోగించుకుని, వాళ్లకు ఎగ్ డొనేట్ చేసే మహిళలను సమకూర్చేది. అలాగే జంటలకు, ఫెర్టిలిటీ క్లినిక్స్‌కు సరోగేట్ మదర్స్‌ను కూడా అందుబాటులో ఉంచేది. అటు ఫెర్టిలిటీ సెంటర్ల దగ్గర కమిషన్ తీసుకునేది. ఇటు పిల్లల కోసం తహతహలాడే జంటల నుంచి భారీగా డబ్బు గుంజేదని పేర్కొన్నారు పోలీసులు.హ్యూమన్ ట్రాఫికింగ్ కింద ముంబైలో లక్ష్మిపై కేసు నమోదైంది. దీంతో కంపెనీని మూసేసి, పర్సనల్ కాంటాక్టులతో ఈ దందాను గుట్టుచప్పుడు కాకుండా నడపడం మొదలుపెట్టింది లక్ష్మి. నిందితురాలు లక్ష్మికి 1994లో వివాహం అయింది. వ్యక్తిగత కారణాలతో భర్తకు దూరంగా ఉంటూ.. కొడుకు కూతురితో కలిసి ఉంటోంది ఆమె. కొడుకుతో కలిసి ఫెర్టిలిటీ సెంటర్లకు ఏజెంట్‌గా అవతారం ఎత్తింది లక్ష్మి. ఆ తర్వాత ఈ ఇల్లీగల్ దందా కోసం కంపెనీనే తెరిచింది.ఇక ఎగ్ డోనర్లను పంపిస్తే రూ. 40 వేల కమీషన్..! సరోగేట్ మదర్‌కు రూ. 60 వేల కమీషన్ ఇచ్చే లక్ష్మి.. జంటల నుంచి భారీగానే వసూలు చేసింది. అలాగే ఇప్పటివరకు 50మందికి పైగా ఫెర్టిలిటీ సెంటర్లతో కలిసి లక్ష్మి దందా చేస్తుండటంతో.. హెగ్డే ఫెర్టిలిటీ సెంటర్, అను టెస్ట్ ట్యూబ్ సెంటర్, ఫెర్టీ కేర్, అమూల్య శ్రీ ఫెర్టిలిటీ సెంటర్లకు పోలీసుల నోటీసులు జారీ చేశారు.ఈ కేసులో మరికొందరిని అరెస్ట్ చేసే అవకాశం ఉందంటున్నారు మేడ్చల్ జిల్లా పోలీసులు. లక్ష్మిని కస్టడీకి కోరనున్నారు పేట్ బషీరాబాద్ పోలీసులు. సోమవారం(ఆగస్టు 18) మేడ్చల్ కోర్టులో కస్టడీ పిటీషన్ దాఖలు చేయనున్నారు. ఐదు రోజులపాటు కస్టడీ కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లక్ష్మిని కస్టడీకి తీసుకుని విచారిస్తే, మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు పోలీసులు.

# ఏపీలో నూతన బార్ పాలసీ కొత్త మార్గదర్శకాలివే



**అమరావతి, ఆగస్టు18 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త బార్ పాలసీ నిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 840 బార్లు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయని.. పదిశాతం కల్లు గీత కులస్థులకు కేటాయిస్తామని పేర్కొన్నారు. కొత్త వారు ఈ వ్యాపారంలోకి రావడానికి కొన్ని మార్పులు చేశామని వివరించారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాలని.. ఈసారి ఈ నిబంధన సడలించామని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు ఉంటుందని వెల్లడించారు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్.50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు ఉంటుందని చెప్పారు. అలాగే 5 లక్షలపైన జనాభా ఉంటే లైసెన్స్ ఫీజ్ రూ. 75 లక్షలు ఉంటుందని ప్రకటించారు. ప్రతి ఏడాది పదిశాతం ఈ ఫీజులు పెంచుతామని వెల్లడించారు. గతంలో ఒకేసారి ఆగస్టు నెలలోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదని గుర్తుచేశారు. ఈసారి ఆరుసార్లుగా చెల్లింపులు జరపవచ్చని సూచించారు. గతంలో బార్లు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవని... ఈసారి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అన్ని కేటగిరీల్లో దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించామని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ చెప్పుకొచ్చారు.గతంలో కేటగిరీలను బట్టి రూ.7.5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు ఉండేదని గుర్తుచేశారు. ఒక్కో బార్‌కి 27 దరఖాస్తులు గతంలోనే వచ్చాయని.. కొన్ని బార్‌లకు 131 దరఖాస్తులు వచ్చాయని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల మద్యం సిండికేట్లు కొత్త వారిని రాకుండా చేసే అవకాశం ఉందని... వాటిని ఆపేందుకు కొత్త నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. లైసెన్స్ ఫీజు 70 నుంచి 50 శాతానికి తగ్గాయని వివరించారు. (సోమవారం) నుంచి ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ నెల 28వ తేదీన కలెక్టర్ లాటరీ తీసి ట్రాన్స్‌పరెంట్‌గా బార్లు కేటాయిస్తారని.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కొత్త పాలసీ అందుబాటులోకి వస్తోందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.

# నితిన్ గడ్కరీతో నారా లోకేష్ భేటీ.. ఎందుకంటే.




**న్యూఢిల్లీ, ఆగస్టు18:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ ఢిల్లీలో (సోమవారం) పర్యటిస్తున్నారు. ఏపీ అభివృద్ధికి సంబంధించిన అభివృద్ధి పనులపై పలువురు కేంద్రమంత్రులను లోకేష్ కలుస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతోనారా లోకేష్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు మచిలీపట్నం నడుమ ఆరులైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.ఈ భేటీకి సబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ 65 కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్ గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్‌లో చేర్చాలని సూచించారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు.ఎన్‌హెచ్ 16 వెంట విశాఖపట్నంలో 20 కిలోమీటర్ల, విజయవాడలో 14.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్‌లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని వివరించారు. ఇందుకు సంబంధించి ఎన్‌హెచ్ఎఐ, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ, డెవలప్‌మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు %-% ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు %-% ఎన్‌హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాల్సిందిగా కోరారు.బెంగుళూరు చెన్నయ్ (ఎన్ఇ-7) రహదారికి డైరక్ట్ కనెక్టివిటీ కోసం కుప్పం-హొసూరు %-% బెంగుళూరు నడుమ 56 కిలోమీటర్ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేష్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేంద్రప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.నిర్మలా సీతారామన్‌ను కలిసిన నారా లోకేష్..అలాగే, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని నారా లోకేష్ కలిశారు. నిర్మలా సీతారామన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు లోకేష్. ఆర్థిక కష్టాల నుంచి ఏపీ గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు నిర్మలా సీతారామన్‌కి లోకేష్ కృతజ్ఞతలు చెప్పారు.

# స్త్రీ శక్తితో మహిళలు హ్యాపీ అందుకే జగన్‌కు కడుపు మంట: మంత్రి సంధ్యారాణి



**అమరావతి:** రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్ అయిందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. అమరావతిలో జరిగిన మీడియాతో మాట్లాడుతూ, రోజుకు 25 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సేవలు వినియోగించుకుంటున్నారని అన్నారు. మహిళలు ఈ పథకం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం విజయాన్ని చూసి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు కడుపు మంటతో ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నాం. రాష్ట్రంలోని మహిళలందరినీ సమాన దృష్టితో చూస్తూ కూటమి ప్రభుత్వం ఫ్రీ బస్ సదుపాయం కల్పిస్తోంది. వ్యాపారం చేసుకునేవారు, చిరుద్యోగులకు నెలకు 2 నుంచి మూడు వేలు మిగులుతుంది. మహిళలతొ పాటు ట్రాన్స్ జెండర్‌లకు కూడా అవకాశం కల్పించాం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా.. ఎన్ని సార్లయినా ఫ్రీ బస్ సౌకర్యం అందిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ విజయం చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇష్టమొచ్చిన ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.భరతమాత అంటే కూడా గౌరవం లేని వ్యక్తి జగన్. సీఎంగా పనిచేసి కూడా కనీసం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగరవేయలేదు. తల్లినీ, చెల్లినీ కోర్టు మెట్లెక్కించాడు. ఇలాంటి వ్యక్తి మీడియా ముందుకు వచ్చి దారుణంగా లింకులు లేకుండా మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వంలో పింఛన్ 250 రూపాయలు పెంచడానికి సంవత్సరం పట్టింది. వెయ్యి రూపాయలు పెంచడానికి 5 ఏళ్ళు పట్టింది. ఇంట గెలవలేదు.. రచ్చ గెలవలేదు. మీకు ప్రతిపక్షహదా ఇవ్వలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని వైసీపీపై ధ్వజమెత్తారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి పథకాలతో మహిళలు ఆనందంగా ఉన్నారు. ఇది చూసి జగన్‌కు అసహనం కలుగుతోంది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ మహిళలకు ప్రయోజనం కలుగుతుందన్న విషయాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు అర్థం చేసుకోవాలి. ప్రజలపై అక్కసుతో మాట్లాడితే, ఇప్పటికి ఉన్న 11 స్థానాలే కాదు, అవి కూడా పోతాయి అంటూ హెచ్చరించారు. అలాగే మాజీ మంత్రి రోజా వ్యాఖ్యలపై కూడా మంత్రి సంధ్యారాణి స్పందించారు. మహిళల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న చంద్రబాబుపై విమర్శలు చేయడం తగదన్నారు. జబర్దస్త్ వ్యవహార శైలిని ఇప్పటికైనా మార్చుకోవాలని సూచించారు.ఇదిలా ఉంటే, తిరుమల కొండపై ఫ్రీ బస్ సౌకర్యం కల్పించకపోవడానికి గల కారణాన్ని మంత్రి సంధ్యారాణి వివరించారు. 'తిరుపతిలో కొండపైకి వెళ్లే బస్సులు కేవలం సిటీ వరకే తిరుగుతాయి. అక్కడ ఫ్రీ ఇస్తే స్టాండింగ్ కూడా ఉంటుంది... అది ప్రమాదకరం. అందుకే ఘాట్ రోడ్లలో ఉచితబస్సు లేదని ముందే చెప్పాం. 60నుండి 70శాతం డోలి మోతలు తగ్గించాం... ఈసంవత్సరం 1000 కోట్లు వరకూ రోడ్లకు కేటాయిస్తాం. హిల్ టాప్ ఏరియాలో ఉన్న గ్రామాలకు ముందు వేసి తరువాత గ్రామాలకు కనెక్టివిటీ చేస్తున్నాం. 3 సంవత్సరాల్లోగా దాదాపు అన్ని గ్రామాలను కలపాలని భావిస్తున్నా... ఇంకా మిగిలితే వీలున్నంత తొందరగా పూర్తిచేస్తాం. గత ప్రభుత్వ హయంలో ఒక్క రోడ్డు వేయలేదు.... గుంతలు పూడ్చలేదు. అందుకే మాకు రెండింతలు పని పడుతోంది.. సబ్ ప్లాన్ పై గతేడాది నుండి దృష్టి పెట్టినట్లు' తెలిపారు.

# రాజకీయాల్లోకి రావడం దేవుని సంకల్పమే హీరో సుమన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**ఎన్టీఆర్ జిల్లా (తిరువూరు) ఆగస్టు18, :** రాజకీయం వేరు.. సినీరంగం వేరని ప్రముఖ సినీ హీరో సుమన్‌వ్యాఖ్యానించారు. తాను దాదాపు 800 సినిమాల్లో నటించానని గుర్తుచేశారు. స్వయం కృషితోనే సినిమా రంగంలోపైకి వచ్చానని ఉద్ఘాటించారు. తనపై చూపిస్తున్న అభిమానుల ఆదరణ మరువలేనిదని సుమన్ పేర్కొన్నారు. (సోమవారం) తిరువూరు బైపాస్ రోడ్ జంక్షన్ వద్ద బీసీ సంఘాలు, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రముఖ స్వతంత్ర సమరయోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.తిరువూరులో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషదాయకమని చెప్పుకొచ్చారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, బీసీ, గౌడ సంఘాల ఆధ్వర్యంలో మహనీయులను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తనతో ఆవిష్కరణ గావించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనను కన్నా తల్లిదండ్రుల గొప్పతనం తర్వాత కులం కూడా ఎంతో గొప్పదని, గౌడ కులంలో పుట్టడం కూడా తన అదృష్టమని ఉద్ఘాటించారు సినీ హీరో సుమన్.తెలుగు రాష్ట్రాల్లో బీసీ కులాలు పెద్ద ఎత్తున ఉన్నాయని.. వారికి సామాజిక న్యాయం, రాజకీయ, ప్రభుత్వ పరంగా బీసీలకు న్యాయం జరగాలని సుమన్ ఆకాంక్షించారు. బీసీ కులాల్లో పుట్టిన యువత ఉన్నత చదువులు చదివి సామాజింగా, ఆర్థికంగా ఎదగాలని సుమన్ ఆశాభావం వ్యక్తం చేశారు. తాను రాజకీయాల్లోకి రావడం ఆ దేవుని దయ అని.. హీరోగా ఎదగటానికి కూడా దైవ సంకల్పమే కారణమని ఉద్ఘాటించారు. రాజకీయాల్లోకి రావటానికి ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని.. దైవ సంకల్పం ఉంటే తప్పకుండా రాజకీయాల్లోకి వస్తానని నొక్కిచెప్పారు. ప్రస్తుతం తెలుగు, తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తున్నానని, అవి త్వరలో విడుదల కాబోతున్నాయని సినీ హీరో సుమన్ పేర్కొన్నారు.

# పెద్దారెడ్డీ దమ్ముంటే తాడిపత్రికి రా తేల్చుకుందాం: జేసీ ప్రభాకర్‌రెడ్డి



**అమరావతి:** తాడిపత్రిలో పొలిటికల్ హీట్ తారాస్థాయికి చేయింది. హైకోర్టు ఆర్డర్ పుచ్చుకుని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో ఎంట్రీ ఇవ్వనున్న నేపథ్యంలో.. కేతిరెడ్డీ.. దమ్ముంటే రా.. తేల్చుకుందాం.. అంటూ టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఎమ్మెల్యేగా ఉండగా కేతిరెడ్డి, అతడి అనుచర గణం చేసిన దౌర్జన్యాలపై తాడిపత్రి ప్రజలకు జవాబు ఇవ్వాల్సిందేనని అన్నారు. ఎన్ని కోర్టు ఆదేశాలు తెచ్చినా కేతిరెడ్డి తాడిపత్రికి రావడానికి ఒప్పుకోమని అన్నారు. పెద్దారెడ్డి తాడిపత్రిలోకి రావడం కాదు.. ముందు అక్రమంగా నిర్మించిన ఆ ఇంటి సంగతి చూసుకోవాలని సూచించారు జేసీ ప్రభాకర్. పోలీసులపై అనవసర ఆరోపణలు చేయొద్దని హెచ్చరించారు. మాకు అప్పుడూ.. ఇప్పుడూ గన్‌మెన్లు లేరు.. అయినా కేతిరెడ్డి పెద్దారెడ్డికి మాత్రం గన్‌మెన్ల భద్రత కల్పించిన సంగతి గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.కానీ, కేతిరెడ్డి పెద్దారెడ్డిపై తనకు ఎలాంటి కక్ష లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గతంలో టీడీపీ నేతలకు హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి రానివ్వలేదని గుర్తుచేశారు. చట్టాలు, న్యాయాలు మీకు మాత్రమే వర్తిస్తాయా.. మా విషయంలో వర్తించవా అని ప్రశ్నించారు.తాజాగా హైకోర్టు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం తాడిపత్రికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఆగస్టున 18న పెద్దారెడ్డిని భారీ భద్రత నడుమ ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య తాడిపత్రికి తీసుకెళ్లాలని పోలీసులకు కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇక మరోవైపు టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి ధ్యాన శివుడి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని తాడిపత్రిలో చేపట్టారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రావాలని పిలుపునివ్వడంతో శాంతిభద్రతల విషయంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇరువర్గాల మధ్య ఢీ అంటే ఢీ వైఖరి ఉన్న కారణంగా పట్టణంలో ఉద్రిక్తత నెలకొనే అవకాశం ఉంది. దీంతో పోలీసు అధికారులు భారీ బలగాలను మోహరించారు. అంతకుముందు, కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు పెద్దారెడ్డికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. గతంలో తన ఆదేశాలు పాటించకపోవడంపై అనంతపురం పోలీసులపై అసంతృప్తి వ్యక్తం చేసింది.

# విశాఖలో కాల్పుల కలకలం పరారైన కానిస్టేబుల్




**విశాఖ :**విశాఖపట్నంలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. చిలకపేట ప్రధాన గేట్ సమీపంలో చేపల రాజేష్ అనే వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తి నాటు తుపాకీతో కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో గాయపడిన రాజేష్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాతకక్షలే కాల్పులకు ప్రధాన కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. కాల్పుల జరిపిన వ్యక్తి స్పెన్షన్‌లో ఉన్న కానిస్టేబుల్ అని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఘటన అనంతరం అతడుఅక్కడి నుంచి పరారయ్యాడు. ప్రస్తుతం అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# వైఎస్ జగన్‌కు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్.



**అమరావతి:** దేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే ఎన్డీఏ ప్రభుత్వం ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధకృష్ణన్‌ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని జగన్‌ను రాజ్‌నాథ్ కోరారు. అయితే గతంలో కూడా ప్రధాని ఎన్నికపై జగన్‌కు కేంద్రం నుంచి ఫోన్ వచ్చింది. అప్పుడు తన మద్దతు ప్రధాని మోదీకి తెలుపుతున్నట్లు జగన్ ప్రకటించారు.అయితే తాజా పరిణామల దృష్ట్యా.. జగన్ సపోర్ట్ బీజేపీకి ఉంటుందా..? లేదా అనేది స్పష్టత లేదు. తాజాగా ప్రధాని మోదీపై తన మాటలతో జగన్ విరుచుకుపడ్డ విషయం తెలిసిందే. ప్రభుత్వాలు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తూ.. అధికారంలోకి వస్తున్నాయని పరోక్షంగా మోదీపై విమర్శలు చేశారు జగన్. ఈ నేపథ్యంలో టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకున్న బీజేపీకి జగన్ సపోర్ట్ చేస్తారా.. లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

# కాకాణి గోవర్ధన్ రెడ్డికి షరతులతో కూడిన బెయిల్



**అమరావతి:** మైకా అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ బెయిల్ మంజూరు చేసింది. కాకాణికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ప్రస్తుతం నెల్లూరు జైల్లో రిమాండ్‌లో ఉన్నారు కాకాణి గోవర్ధన్ రెడ్డి. దర్యాప్తు అధికారి దగ్గర పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని కాకాణికి హైకోర్ట్ షరతు విధించింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను దాటి వెళ్లడానికి వీల్లేదని కండీషన్ పెట్టింది. ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టరాదని షరతు విధించింది.బిరదవోలు శ్రీకాంత్ రెడ్డికి అస్వస్థత..మరోవైపు.. క్వార్ట్జ్ అక్రమ రవాణా కేసులో ముద్దాయిగా రిమాండ్‌లో ఉన్నా బిరదవోలు శ్రీకాంత్ రెడ్డికి అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పితో నెల్లూరు జీజీహెచ్‌లో చేరారు శ్రీకాంత్ రెడ్డి. రుస్తుం మైనింగ్ కేసులో ఏ-12గా రిమాండ్ ఖైదీగా ఉన్నారు శ్రీకాంత్ రెడ్డి. ఆయనకు గుండె నొప్పి వస్తోండటంతో జైలు అధికారులు, వైద్యుని ఆదేశాలతో నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జీజీహెచ్‌లోని కార్డియాలజీ విభాగంలో వైద్య పరీక్షలు చేసి ప్రిజనర్స్ వార్డులో వైద్యం అందిస్తున్నారు వైద్యులు. స్పెషల్ రూం కావాలని కోరగా జైలు అధికారులు నిరాకరించారు.

# తిరుమలలో భక్తులు పరుగులు పెట్టారా



**తిరుమల :** సోషల్ మీడియా యుగం.. ఏది పడితే అది.. ఫేక్ కంటెంట్ ను సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో షేర్ చేయడం చాలా మందికి అలవాటుగా మారుతోంది. ఇవి అపోహలను సృష్టించి గందరగోళానికి దారితీస్తున్నాయి.. కత్తికి రెండు వైపులా పదును అన్నట్లు సోషల్ మీడియా ద్వారా మంచి, చెడు రెండూ ఉన్నాయి. ఇటీవల సోషల్ మీడియా ద్వారా చాలా మంది యూజర్లు ఫేక్ వీడియోలు, వార్తలను పోస్ట్ చేసి రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారు.. తాజాగా.. టీటీడీ ప్రకటనతో ఆగస్టు 16న శనివారం తిరుమలలో కొందరు భక్తులు పరుగులు తీశారని.. ఏదైనా తొక్కిసలాట జరిగితే.. ఎవరు బాధ్యులంటూ కొందరు సోషల్ మీడియాలో వీడియో పోస్టులు చేశారు. దీనిపై పలువురు యూజర్లు కామెంట్లు కూడా చేస్తున్నారు. ఈ వీడియో వైరల్ కావడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించిన ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. ఆగస్టు 16 వ తేదీ నాటి వాస్తవ వీడియో చూసిన వారెవరికైనా అక్కడ భక్తులెవరూ ప్రమాదకరంగా పరుగులు పెట్టలేదని క్యూ లైన్లలో సాఫీగా వెళ్ళి దర్శనం చేసుకున్నారని అర్థం అవుతుంది. తిరుమల విషయంలో కొందరు కావాలనే ఇటువంటి ఫేక్ ప్రచారాలకు దిగుతూ, భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి మనోభావాలను రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారు. స్వామి పై నమ్మకం లేని కొందరు చేస్తున్న కుట్ర ఇది. అటువంటి వారిని ప్రభుత్వం ఉపేక్షించదు. చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటుంది." అంటూ ఏపీ ఫ్యాక్ట్ చెక్ విభాగం సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్ వేదికగా పేర్కొనడంతోపాటు.

# జేసీ ప్రభాకర్ రెడ్డి ఈవెంట్ వల్లే కేతిరెడ్డిని అడ్డుకున్నాం



**అమరావతి:** హైకోర్టు ఆదేశాలతో కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి వెళ్లేందుకు యత్నించినప్పటికీ కుదరలేదు. దగ్గరుండి తాడిపత్రిలో విడిచిపెట్టి రావాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ.. పోలీసులే అడ్డుకున్నాడు. తిమ్మంపల్లి నుంచి తాడిపత్రికి వెళ్తుండగా మార్గమధ్యలోనే ఆపేశారు. హైకోర్టు ఉత్తర్వులు చూపించినప్పటికీ ఆయనను అనుమతించలేదు. దీంతో పోలీసుల తీరుపై అక్కడే రోడ్డుపై బైఠాయించి కేతిరెడ్డి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో ఎందుకు అడ్డుకోవాల్సి వచ్చిందో పోలీసులు వివరణ ఇచ్చారు .డీఎస్పీ వెంకటేశులు మాట్లాడుతూ.. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి కార్యక్రమం ఉందని తెలిపారు. దీనికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమయంలో పెద్దారెడ్డి తాడిపత్రిలోకి వెళ్తే శాంతి భద్రతల సమస్య వస్తుందని వివరించారు. అందుకే హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ నారాయణరెడ్డిపల్లి వద్ద కేతిరెడ్డి పెద్దారెడ్డిని అడ్డుకోవాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. అన్ని విషయాలను హైకోర్టుకు విన్నవిస్తామని తెలిపారు.

## నిన్ను మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనివ్వను తమిళనాడు సీఎం స్టాలిన్‌కు శశికళ ఛాలెంజ్



**తమిళనాడు :** ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌కు ఏఐఏడీఎంకే మాజీ నాయకురాలు వీకే శశికళ సవాల్ విసిరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేపార్టీని గెలువనివ్వనని, స్టాలిన్‌కు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వబోనని శపథం చేశారు. అమ్మ జయలలిత తమిళనాడు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఇప్పటి పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.'ఈ ఎన్నికల్లో ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలి. అమ్మ జయలలిత తమిళనాడును ఎంతో అభివృద్ధి చేశారు. కానీ ప్రస్తుత పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. నాకు నిద్ర కూడా సరిగా రావడంలేదు. మేం మంచి పాలన అందించాం. అందుకే ఇప్పటి పరిస్థితుల వల్ల కలిగే బాధ మాకు మాత్రమే తెలుసు. నిన్ను (స్టాలిన్‌ను) మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనివ్వను. మరోసారి నువ్వు అధికారంలోకి రాలేవు.' అని శశికళ వ్యాఖ్యానించారు.ఆఖరికి ఏఐఏడీఎంకే ప్రభుత్వంలో కూడా పారిశుద్ధ్య కార్మికులను ప్రైవేటైజ్ చేశారని శశికళ గుర్తుచేశారు. అది కూడా కరెక్టు కాదని అన్నారు. జయలలిత బతికి ఉంటే అలా జరిగేది కాదని చెప్పారు.

## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివకు ఛాన్స్



**న్యూఢిల్లీ:** ఉప రాష్ట్రపతి ఎన్నిక వేడెక్కుతోంది. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీయే ప్రకటించడంతో విపక్ష 'ఇండియా' కూటమి సైతం తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా డీఎంకే రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివ ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్డీయే ప్రకటించడంతో, అదే తమిళనాడు నుంచి డీఎంకే అభ్యర్థిని దించడం ద్వారా బీజేపీ వ్యూహాన్ని తిప్పికొట్టాలని 'ఇండియా' కూటమి భావిస్తోందని ఆ వర్గాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుండగా, ఈనెల 21వ తేదీతో నామినేషన్ గడువు ముగియనుంది. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికకోసం రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో కూటమి ఫ్లోర్ లీడర్లు సోమవారంనాడు సమావేశమయ్యారు. కూటమి అభ్యర్థిని అధికారికంగా ప్రకటించే అవకాశాలు కూడా ఉన్నాయి.

## కేంద్రం నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాలి కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి




**ఢిల్లీ:** రాష్ట్రానికి ఇవ్వాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వాలంటూ పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలందరు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే యూరియా సరఫరా చేయాలని మేము డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు కోరినప్పటికీ కేంద్రం జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రైతులు ఇప్పటికే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తున్నారని.. రాష్ట్ర సమస్యను లేవనెత్తాలనుకున్నప్పుడల్లా పార్లమెంట్ వరుసగా వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి రాష్ట్రం కోసం ఏం చేస్తున్నారని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.ప్రస్తుతం కేంద్ర ఎరువుల రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా అపాయింట్మెంట్ కోరినట్లు వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఫెర్టిలైజర్స్ స్టాండింగ్ కమిటీలో యూరియా విడుదల చేయాలని కోరుతామని ఎంపీ మల్లు రవి అన్నారు. అపాయింట్మెంట్ ఇవ్వకపోతే నడ్డా కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సైతం కేంద్రమంత్రి నడ్డాకు ఇచ్చే లేఖను అందజేస్తామని పేర్కొన్నారు. రామగుండంలో ఫెర్టిలైజర్ కంపెనీ ఉంటే ఢిల్లీ నోయిడాలో కూర్చొని అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.

## పాక్‌లో ఆకస్మిక వరదలు.. 350కి చేరిన మృతుల సంఖ్య



**ఇస్లామాబాద్:** ఉత్తర పాకిస్థాన్ లో వానలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదల వల్ల ఖైబర్ ఫఖ్తునక్వా ప్రావిన్సులోని బునేర్ జిల్లాలో సుమారు 350 మంది మరణించారు. ఇంకా 200 మంది మిస్సింగ్‌లో ఉన్నారు. సోమవారం రెస్క్యూ ఆపరేషన్ స్తంభించింది. దేశవ్యాప్తంగా భీకరంగా వర్షాలు కురుస్తున్నాయి. దీని వల్ల అనేక నదుల్లో నీటి మట్టం పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడడం వల్ల భారీ నష్టం జరిగింది. శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నారు. రెస్క్యూ వర్కర్లకు వాలంటీర్లు సహకరిస్తున్నారు. ఉదయం మళ్లీ వర్షం కురవడంతో.. రిలీఫ్ ఆపరేషన్స్ నిలిపివేశారు. బునేర్ జిల్లాలో 12 గ్రామాలు పూర్తిగా కొట్టుకుపోయాయని, 219 మంది మృతదేహాలను రికవరీ చేశారు. బురద, రాళ్ల కింద డజన్ల సంఖ్యల మృతదేహాలు చిక్కుకున్నాయి. ఖైబర్ ఫఖ్తునక్వా ప్రావిన్సులో ఇంకా 200 మందికిపైగా ఆచూకీ లేరు. శుద్ధమైన నీరు, ఆహార కొరత ఉన్నట్లు ఓ వాలంటీరు పేర్కొన్నాడు.గత ఏడాదితో పోలిస్తే వర్షాకాలం 50 నుంచి 60 శాతం అధికంగా ఉన్నట్లు నేషనల్ డిజాస్టర్ ఏజెన్సీ తెలిపింది. 2022లో వచ్చిన వర్షాల వల్ల మూడో వంతు దేశం నీట మునిగింది. అప్పట్లో సుమారు 1700 మంది మరణించారు.

# బండి సంజయ్‌ను కాపాడిన జగన్మోహన్ రెడ్డి




**ఢిల్లీ:** నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎందుకు ఎత్తివేయాలో చెప్పాలని తెలంగాణ సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. శనివారం (ఆగస్టు 16న) కరీంనగర్‌లో 'నక్సల్స్ నరమేధం–మేథోమథనం' చర్చలో బండి సంజయ్ పాల్గొన్నారు. గత ప్రభుత్వాలు నక్సల్స్‌తో చర్చలు జరిపిన వారు ఏం సాధించారని ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉన్న మాజీ సీఎం కేసీఆర్ నక్సలిజంపై తన వైఖరిని మార్చుకున్నారన్నారు. ఆపరేషన్ కగార్‌ను ఆపి నక్సలైట్లతో చర్చలు జరపాలని రేవంత్ రెడ్డి, కేసీఆర్ కోరటం హాస్యాస్పదమన్నారు.'నక్సలిజాన్ని పూర్తిగా అణచివేస్తాం. పేదరికం ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. ఆపరేషన్ కగార్ ఆపేసి, మావోయిస్టులతో చర్చలు జరపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డిమాండ్ చేస్తున్నారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరణిస్తున్న ఇలాంటి తరుణంలో.. ఏబీవీపీ ఆధ్వర్యంలో నక్సల్స్ నరమేధం – మేథోమథనం పేరిట సదస్సు నిర్వహించడం స్వాగతించాల్సిన విషయం.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ దేశంలో 220 జిల్లాల్లో నక్సలైట్ల సమస్య ఉంది. మోదీ సర్కారు ఏర్పడిన తర్వాత 12 జిల్లాలకే ఈ సమస్య పరిమితమైంది. వచ్చే మార్చి నాటికి దేశంలో నక్సలిజం అనేది కనిపించకుండా పోతుంది. నక్సలిజం ఇప్పటి దాకా సాధించింది శూన్యం. డెవలప్‌మెంట్‌ను నక్సలైట్లు అడ్డుకున్నారు. నక్సలిజం దేనికి పనికిరాదనే విషయాన్ని సమాజం గుర్తించాలి. ఇప్పటి దాకా 50 వేల మందిని నక్సలైట్లు పొట్టనబెట్టుకున్నారు.అనేక మంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలను నక్సలైట్లు పొట్టనబెట్టుకున్నారు. ఏ స్వలాభం లేకుండా విద్యా రంగం సమస్యల పరిష్కారం కోసం పని చేసిన సంస్థ అఖిల భారత విద్యార్థి పరిషత్. ఏబీవీపీకి చెందిన 50 మంది కార్యకర్తలు, బీజేపీ కార్యకర్తలు నక్సల్స్ చేతిలో బలయ్యారు. శక్తివంతమైన భారతదేశం కావాలనే ఉద్దేశంతోనే ఏబీవీపీ కార్యకర్తలు పని చేశారు. జాతీయ జెండా ఎగరేశారంటూ సామా జగన్ రెడ్డి లాంటి ఏబీవీపీ కార్యకర్తలకు నక్సలైట్లు వార్నింగ్ ఇస్తూ పోస్టర్లు వేశారు. అయినా సరే ఏబీవీపీ కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు సమాంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయినా సరే దేశంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం, పేదలు ఉన్న ప్రాంతం ఛత్తీస్‌గఢ్. అక్కడ జాతీయ పతాకాన్ని సైతం ఎగరేసే పరిస్థితి లేదు. దేశంలో నక్సలిజం పాతుకుపోయింది. ఏ జిల్లాలో, ఏ రాష్ట్రంలో పేదరికం లేకుండా నక్సలైట్లు చేయగలిగారో చెప్పాలి? తుపాకీ గొట్టం ద్వారా వాళ్లు సాధించింది ఏమిటి? నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భద్రత, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యం అనే మూడు విధానాలతో.. నక్సల్ ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. నకల్సిజం నిర్మూలనలో నరేంద్ర మోదీ సర్కారు విజయవంతమైంది.ఆపరేషన్ కగార్ ఆపేయండని కేసీఆర్ కోరుతున్నారు. టేబుల్ మీద తుపాకీ పెట్టి చర్చలు జరిపే ప్రభుత్వం బీజేపీది కాదు. చర్చల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమీ లేదు. తుపాకీ అనేది చట్టాన్ని కాపాడే పోలీసు, దేశాన్ని కాపాడే జవాన్ చేతిలోనే ఉండాలి తప్పితే.. విధ్వంసకర శక్తుల చేతిలో ఉండొద్దని మోదీ సర్కారు సంకల్పం తీసుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నక్సలిజాన్ని నిషేధించారు. మరి కేసీఆర్ నక్సలిజంపై నిషేధాన్ని ఎందుకు ఎత్తేయలేదు. రేవంత్ రెడ్డి కూడా ఆ పని ఎందుకు చేయట్లేదు. ఏబీవీపీ కార్యకర్తగా ఉన్నప్పుడు నక్సలైట్లు నా మీద కూడా పోస్టర్లు వేశారు. నేను పాటలు పాడినప్పుడు.. పాటలు పాడటం బంద్ చేయాలి లేదంటే ప్రజల మధ్య గుణపాఠం చెప్తామని పోస్టర్లు వేశారు. నేను మొన్ననే మాట్లాడా.. జగన్ మోహన్ రెడ్డి అనే సీఎం ఉన్నడు.. ఆయనే కాపాడిండు నన్ను. ఇప్పటికీ అనేక మంది విద్యార్థి

## వికలాంగ క్యాడెట్ల దుస్థితిపై కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక సూచనలు




**న్యూఢిల్లీ:** మన దేశంలో మిలటరీ ట్రైనింగ్ అనేది చాలా కీలకమైన ప్రక్రి య. దేశాన్ని రక్షించేందుకు యువత ఎంతో ఉత్సాహంతో ఈ శిక్షణలో పాల్గొంటారు. కానీ ఈ శిక్షణ సమయంలో కొందరు క్యాడెట్లు గాయాలపాలవుతారు. దురదృష్టవశాత్తూ ఈ గాయాల వల్ల వారు వైకల్యంతో బాధపడుతుంటారు. గాయాలు జరగడంతో, వారిని సర్వీసు నుంచి తొలగించి ఇంటికి పంపిస్తున్నారు. ఇక తర్వాత వారి జీవనం చాలా సవాలుగా మారుతుంది. ఈ సమస్యను గమనించిన సుప్రీంకోర్టు స్వయంగా దీనిని కేసుగా స్వీకరించి విచారణ చేపట్టింది.అలాంటి వారి కోసంఓ కథనం ఆధారంగా సమస్యను స్వీకరించిన జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌ల బెంచ్ దీనిపై విచారణ జరిపింది. సైనిక శిక్షణలో గాయపడి, వైకల్యంతో బాధపడుతున్న క్యాడెట్లు సైనిక సేవ నుంచి తొలగించబడుతున్నారు. వీరి జీవితాలు ఒక్కసారిగా మారిపోతున్నాయి. అలాంటి వారి కోసం ఏం చేయవచ్చని కోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి, రక్షణ, ఆర్థిక, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది.కీలక సూచనలుఅలాంటి క్యాడెట్లకు మళ్లీ సైనిక సేవలో అవకాశం ఇవ్వడం సాధ్యమేనా? అని పరిశీలించాలని కోర్టు సూచించింది. ఒకవేళ వైద్యం తర్వాత వారు పనిచేయగలిగితే, వారిని తిరిగి సేవలోకి తీసుకోవచ్చా? అని కోర్టు ఆలోచన వెలిబుచ్చింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు మరికొన్ని సూచనలు కూడా చేసింది.క్యాడెట్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని కోర్టు సూచించింది.గాయాల నుంచి కోలుకున్న వారిని తిరిగి సేవలోకి తీసుకోవచ్చా అనే అంశాన్ని పరిశీలించాలి.శిక్షణలో ఉన్న క్యాడెట్లకు బీమా సౌకర్యం కల్పించాలి.దివ్యాంగత కారణంగా తొలగించబడిన వారికి అందించే ఎక్స్ గ్రేషియా (తాత్కాలిక ఆర్థిక సహాయం) మొత్తాన్ని పెంచాలి.వారికి పునరావాసం కల్పించడానికి ప్రత్యేక పథకాలు తీసుకురావాలిఇది భవిష్యత్తులో రాబోయే శిక్షణార్థుల భద్రత కోసం కూడా ఎంతో కీలకం కానుందిదీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాదులకు సెప్టెంబర్ 4, 2025న జరిగే తదుపరి విచారణలో తమ స్పందనను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అయితే దీనిపై ప్రభుత్వం

## ఆస్పత్రిలో చేరిన ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ వైద్యులు ఏమన్నారంటే



**ఒడిశా :** మాజీ ముఖ్యమంత్రి, బిజు జనతా దళ్ (బీజేడీ) అధినేత నవీన్ పట్నాయక్ అనారోగ్యానికి గురయ్యారు. అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు భువనేశ్వర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు . ఆస్పత్రి వైద్యులు నవీన్ పట్నాయక్‌కు చికిత్స అందిస్తున్నారు.శనివారం రాత్రి నవీన్ పట్నాయక్ అసౌకర్యానికి గురికావడంతో వైద్యులు ఆయన నివాసానికి వెళ్లి పరీక్షించారు. అయితే, పరిస్థితి మెరుగుపడకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం తర్వాత ఆస్పత్రిలో చేరారు. నవీన్ పట్నాయక్ డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. చికిత్సకు సహకరిస్తున్నారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపాయి. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. కొంతకాలంగా వయసు సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, ఇటీవలే ముంబైలో శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. ఆర్థరైటిస్ సమస్య కారణంగా వెన్నెముకకు జూన్‌లో శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయితే, రెండు నెలల్లోనే ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. నవీన్ పట్నాయక్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ప్రతిపక్ష నేత త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆ జగన్నాథుడిని ప్రార్థించారు.సుదీర్ఘకాలం ఒడిశా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నవీన్ పట్నాయక్, వరుసగా ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రికార్డు సృష్టించారు. మార్చి 2000 నుంచి జూన్ 2024 వరకు ఆయన సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే, 24 ఏళ్ల ఒడిశాకు సీఎంగా సేవలందించిన నవీన్ పట్నాయక్ దూకుడుకు బీజేపీ అడ్డుకట్టవేసింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజు జనతాదళ్ పార్టీ పరాజయం పాలైంది. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం కొలువుదీరింది.

## మలసేకరణ సూట్‌కేస్‌లతో అలస్కా ట్రిప్‌లో పుతిన్ బాడీగార్డులు



**అలస్కా:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. రెండు రోజుల క్రితం అలస్కాలో పర్యటించిన విషయం తెలిసిందే. అక్కడ ఆయన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. పలు అంశాలపై వాళ్లు చర్చించారు. అయితే అలస్కా ట్రిప్ కోసం పుతిన్ బాడీగార్డులు .. మలసేకరణ సూట్‌కేసులను తీసుకెళ్లినట్లు సమాచారం ద్వారా తెలిసింది. దీనిపై కొన్ని మీడియా సంస్థలు కథనాన్ని రాశాయి. శుక్రవారం జరిగిన అలస్కా మీటింగ్ కోసం పుతిన్ బాడీగార్డులు .. పూప్ సూట్‌కేసులతో వెళ్లినట్లు ఆ కథనంలో చెప్పారు. అయితే పుతిన్ ఆరోగ్య సమాచారం విదేశీ శక్తులకు తెలియవద్దు అన్న ఉద్దేశంతో ఆ సూట్‌కేసులు తీసుకెళ్లారు. ఒవవేళ పుతిన్ మల, మూత్రాలు విసర్జిస్తే, వాటిని ప్రత్యేక బ్యాగుల్లో సేకరిస్తారు. ఆ బ్యాగ్‌లను సూట్‌కేసుల్లో పెట్టి మళ్లీ రష్యాకు తీసుకెళ్తారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగాయి.అలస్కా పర్యటన సమయంలో ప్రత్యేక బలగాలు పుతిన్‌కు భద్రత కల్పించాయి. ఆ టూర్ మొత్తం బాడీగార్డులు ఆయన్ను చుట్టుముట్టి ఉన్నారు. రష్యా అధ్యక్షుడికి చెందిన ఫెడరల్ ప్రొటెక్షన్ సర్వీస్(ఎఫ్‌పీఎస్) సాధారణంగా మల, మూత్రం సేకరిస్తుంది. 2017లో పుతిన్ ఫ్రాన్స్ టూరుకు వెళ్లారు. ఆ సమయంలో ఆయన మలమూత్రాన్ని సపరేటు బ్యాగుల్లో సేకరించారు. వియన్నా విజిట్ సమయంలో కూడా ఇలాంటి ఘటన జరిగింది. ఆ సమయంలో ఆయన పోర్టబుల్ టాయిలెట్ వాడారు. 1999లో రష్యా అధినేతగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఆయన ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం పుతిన్‌కు 72 ఏళ్లు. అయితే ఆయన ఆరోగ్యంపై ఇటీవల విమర్శలు వస్తున్నాయి. ఆరోగ్యం సరిగా లేదని పుకార్లు పుడుతున్నాయి. కజకస్తాన్‌లోని ఆస్తానాలో ఆయన కాళ్లు ఇబ్బందికరంగా కనిపించాయి. బహుశా పుతిన్‌కు పార్కిన్‌సన్ వ్యాధి ఉన్నట్లు వైద్యులు అంచనా వేశారు. బెలారస్ అధ్యక్షుడిని కలిసిన సమయంలోనూ పుతిన్ కొంత ఇబ్బందిపడ్డాడు. రష్యా అధ్యక్ష కార్యాలయం మాత్రం ఆ ఆరోపణలను కొట్టిపారేసింది.

# ఢిల్లీలో డేంజర్ మార్క్ దాటిన యమునా నది హత్నీకుండ్ బ్యారేజ్ 18 గేట్లు ఎత్తివేత



**న్యూఢిల్లీ:** యమునా నదిఉప్పొంగుతున్నది. దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది డేంజర్ మార్క్ దాటి ప్రవాహిస్తోంది. ఆగస్టు 19వ తేదీ నాటికి 206 మీటర్ల మార్క్‌ను యమునా నది తాకనున్నట్లు కేంద్ర జల సంఘం పేర్కొన్నది. 205.33 మీటర్లను డేంజర్ మార్క్‌గా గుర్తిస్తున్నారు. ఒకవేళ నది 206 మీటర్లను తాకితే, అప్పుడు ఢిల్లీలో తరలింపు ప్రక్రియ చేపట్టనున్నారు. ఉదయం 7 గంటల సమయంలో.. ఓల్డ్ రైల్వే బ్రిడ్జ్ వద్ద యమునా నది ప్రవాహం 204.8 మీటర్లుగా ఉన్నది. ఆదివారం సాయంత్రం204.6 మీటర్లుగా ఉన్నది. అయితే వార్నింగ్ మార్క్‌ను మాత్రం 204.5 మీటర్లుగా ఫిక్స్ చేశారు. గత రెండు రోజుల నుంచి వరుసగా వార్నింగ్ మార్క్‌పైనే నది ప్రవాహిస్తున్నట్లు గుర్తించారు. అన్ని ఏజెన్సీలు అప్రమత్తంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. వరద ఉధృతిని సమీక్షించేందుకు ఓల్డ్ రైల్వే బ్రిడ్జ్‌ను కీలకమైన పాయింట్‌గా భావిస్తారు.యమునా నది ప్రవాహంవజీరాబాద్, హత్నీకుండ్ బ్యారేజ్‌ల నుంచి వస్తున్న నీటితో.. ఢిల్లీలో యమునా నది నీటిమట్టం పెరిగింది. హత్నీకుండ్ నుంచి 58,282 క్యూసెక్కుల నీటిని రిలీజ్ చేశారు. వజీరాబాద్ నుంచి గంటకు 36,170 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అయితే ఈ నీరు ఢిల్లీని చేరేందుకు కనీసం 50 గంటలు పట్టే అవకాశం ఉన్నది. ఈ సీజన్‌లో తొలిసారి హత్నీకుండ్ బ్యారేజ్‌లో ఉన్న అన్ని 18 గేట్లను ఎత్తివేశారు.హర్యానా, పంజాబ్‌కు ఐఎండీ తాజా వార్నింగ్ ఇచ్చింది. ఆ రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నది. కర్నల్, ఇంద్రి, తనేసర్, అంబాలా, పాటియాలా, మొహాలీ, లుథియానాకు భారీ వర్ష సూచన ఉన్నది.

# గాయంతో ఇషాన్ కిషన్ ఔట్ దేశవాళీ హీరోకు కెప్టెన్సీ



ఏడాది కాలంగా జట్టుకు దూరమైన ఇషాన్ కిషన్ ఆసియా కప్ ( 2025) ముందే గాయపడ్డాడు. దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టి.. పునరాగమనం చేస్తాడనుకుంటే.. దులీఫ్ ట్రోఫీనుంచి అనూహ్యంగా దూరమయ్యాడు. ఈస్ట్ జోన్ సారథిగా ఎంపికైన ఈ చిచ్చరపిడుగు మెగా టోర్నీలో ఆడడం లేదని ధ్రువీకరించిన ఒడిశా క్రికెట్ సంఘం అతడి స్థానంలో మరో ఆటగాడిని తీసుకుంది. ఇషాన్ బదులు 27 ఏళ్ల ఆశీర్వాద్ స్వెయిన్‌ను స్క్వాడ్‌లోకి రాగా.. వైస్ కెప్టెన్‌గా ఉన్న అభిమన్యు ఈశ్వరన్ జట్టును నడిపిస్తాడని ఈస్ట్ జోన్ సెలెక్టర్లు తెలిపారు.'ఇషాన్ కిషన్ గాయంతో దులీప్ ట్రోఫీకి దూరమయ్యాడు. అతడి స్థానంలో ఒడిశా వికెట్ కీపర్, బ్యాటర్ ఆశీర్వాద్ స్వెయిన్ ఈస్ట్ జోన్ స్క్వాడ్‌లోకి తీసుకున్నాం. సందీప్ పట్నాయక్‌కు అతడు బ్యాకప్‌గా ఉంటాడు. యువకెరటం స్వస్తిక్ సమాల్‌ను స్టాండ్ బైగా ఎంపిక చేశాం' అని ఒడిశా క్రికెట్ సంఘం సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది. దులీప్ ట్రోఫీలో ఆగస్టు 28న నార్త్ జోన్‌తో ఈస్ట్ జోన్ తలపడనుంది.ఐపీఎల్ 18వ సీజన్‌లో సెంచరీతో మెరిసిన ఇషాన్ జాతీయ జట్టులో చోటు కోసం నిరీక్షిస్తున్నాడు. అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ మాంచెస్టర్ టెస్టులో పంత్ గాయపడిన తర్వాత అతడికి పిలుపు వస్తుందని ఊహించారంతా. కానీ, ఇషాన్ మాత్రం అయిష్టం చూపించడంతో తమిళనాడుకు చెందిన ఎన్ జగదీశన్‌ను ఎంపిక చేశారు సెలెక్టర్లు.ఈస్ట్ జోన్ స్క్వాడ్ : అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), సందీప్ పట్నాయక్, విరాట్ సింగ్, దినేశ్ దాస్, శ్రీదామ్ పాల్, శరన్‌దీప్ సింగ్, కుమార్ కుషగ్ర, రియాన్ పరాగ్, ఉత్కర్ష్ సింగ్, మనీషి, సూరజ్ సింధు జైస్వాల్, ముకేశ్ కుమార్, మహ్మద్ షమీ, ఆశీర్వాద్ స్వెయిన్.స్టాండ్ బై ప్లేయర్లు : ముఖ్తర్ హుస్సేన్, వైభవ్ సూర్యవంశీ, స్వస్తిక్ సమాల్, సుదీప్ కుమార్, రాహుల్ సింగ్.

# ఫ్లాట్ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్ గృహ రుణగ్రహీతలకు ఏది ఉత్తమం




గృహ రుణం తీసుకునేటప్పుడు రుణగ్రహీ తలు వడ్డీరేట్లపై వివేకంతో నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే లక్షల రూపాయల్లో నష్టపోవాల్సి ఉంటుంది. ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్, రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్ గురించి మీకు తెలుసా? వాటి మధ్య తేడాలు? ఏది లాభమో పరిశీలిస్తే..ఫ్లాట్ రేట్ అంటేరుణంపై ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్ అంటే.. మీరు తీసుకున్న మొత్తం రుణంపై ఎంచుకున్న కాలపరిమితి అంతా వడ్డీరేటు ఒకేలా ఉంటుంది. ఏ రకంగానూ ఇందులో మార్పుండదు. ఫలితంగా మీ నెలవారీ ఈఎంఐలు రుణం ఆరంభంలో ఎలా ఉంటాయో.. రుణం ఆఖర్లో కూడా అలాగే ఉంటాయి. ఇందులో వడ్డీని రుణగ్రహీతలు అధికంగా చేయాల్సి వస్తుంది. రుణంపై ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్‌తో ఈఎంఐ ఎంత? ఉంటుంది అన్నది ఆన్‌లైన్‌లో లభించే క్యాలిక్యులేటర్‌లోనూ చూసుకోవచ్చు.రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్ అంటే తీసుకున్న రుణంలో నెలనెలా చెల్లించగా మిగిలిన అసలు రుణ మొత్తాల ఆధారంగానే వడ్డీని ఈ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్ విధానంలో లెక్కిస్తారు. అంటే ప్రతీ నెలా వడ్డీ మొత్తాలు తగ్గుతూపోతాయన్నమాట. ఒకవేళ బ్యాంక్ తమ వడ్డీరేట్లకు కోత పెడితే మీ ఈఎంఐలు సైతం తగ్గుతాయి. మహేశ్ వేర్వేరుగా రూ.15లేదా కాలప రిమితి తగ్గుతుంది. దీనివల్ల రుణగ్రహీతపై చాలాచాలా వడ్డీభారం దిగొస్తుంది. ఆన్‌లైన్‌లో లభించే క్యాలిక్యులేటర్ ద్వారా పరిశీలించవచ్చు.ఉదాహరణ..సురేశ్, మహేశ్ వేర్వేరుగా రూ.15 లక్షల గృహ రుణాన్ని 8.5 శాతం వార్షిక వడ్డీరేటుకు 25 ఏండ్ల కాలపరిమితితో తీసుకున్నారు. అయితే సురేశ్ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్‌ను ఎంచుకున్నాడు. కానీ మహేశ్ ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్‌తో తీసుకున్నాడు. దీంతో సురేశ్ ఈఎంఐ రూ.12,078గా, రుణంపై చెల్లించే వడ్డీ రూ.21,23,522గా ఉన్నాయి. మొత్తం 25 ఏండ్లలో రూ.36,23,522 చెల్లించాల్సి వస్తున్నది. అయితే మహేశ్ ఈఎంఐ రూ.15, 625గా, వడ్డీ రూ.31,87,500గా ఉన్నాయి. మొత్తం 25 ఏండ్లలో రూ.46,87,500 చెల్లించాల్సి వస్తున్నది. దీంతో రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్‌ను ఎంచుకోవడం వల్ల సురేశ్‌కు ఇంటి రుణంపై రూ.10,63,978 మేర వడ్డీ భారం తగ్గినట్టవుతున్నది.

# కుర్రాళ్లు రాణిస్తున్నారు ఆసియా కప్‌లో బుమ్రాను ఆడించడం రిస్కే



ఆసియా కప్ స్క్వాడ్ ఎంపిక కోసం సెలక్టర్లు మంగళవారం ముంబైలో సమావేశం కానున్నారు. నేను అందుబాటులో ఉంటానని చెప్పడంతో జస్ప్రీత్ బుమ్రాస్క్వాడ్‌లో ఉండడం దాదాపు ఖామమనిపిస్తోంది. బౌలింగ్ యూనిట్‌కు పెద్దన్నలా వ్యవహరించే బుమ్రా టీమ్‌లో ఉంటే ఆ ధైర్యమే వేరు. కానీ, వర్క్‌లోడ్ కారణంగా కొంత కాలంగా కొన్ని మ్యాచ్‌లే ఆడుతున్న ఈ యార్కర్ కింగ్ ఆసియా కప్‌లో గాయపడితే పరిస్థితి ఏంటీ?.. మరికొన్ని రోజులు అతడు జట్టుకు దూరం అవుతాడు కదా? అని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత్‌కు బుమ్రా చాలా కీలకం. త్వరలో స్వదేశంలో వెస్టిండీస్ దక్షిణాఫ్రికా తో జరిగే సిరీస్‌లకు అతడు ఫిట్‌గా, ఫామ్‌తో ఉండడం చాలా ముఖ్యం. అందుకనే ఆసియా కప్‌లో బుమ్రాను ఆడించడం రిస్క్ అంటున్నారు విశ్లేషకులు. ఎందుకంటే.. నిరుడు పొట్టి వరల్డ్ కప్ ఛాంపియన్లుగా నిలిచిన భారత్.. బుమ్రా గైర్హాజరీలోనే 20 మ్యాచ్‌లు ఆడింది. అందులో ఏకంగా 17 విజయాలతో అదరగొట్టింది.పొట్టి ఫార్మాట్ జట్టులో బుమ్రా లేకున్న భారత బౌలింగ్ పస తగ్గలేదు. యువ పేసర్లు అర్ష్‌దీప్ సింగ్ , అవేశ్ ఖాన్, హర్షిత్ రానా అద్భుతంగా బౌలింగ్ చేసి జట్టుకు విజయాలు కట్టబెట్టారు. ఐపీఎల్ 18వ సీజన్లో ఇంగ్లండ్ పర్యటనలో మూడఅత్యధిక వికెట్లతో పర్పుల్ క్యాప్ అందుకున్న ప్రసిధ్ కృష్ణ కూడా నిలకడగా రాణిస్తున్నాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా ఉండనే ఉన్నాడు. అందుకే.. బుమ్రా లేకున్నా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గడ్డపై టీమిండియా చెలరేగుతుందని అభిప్రాయపడుతున్నారు.ఇంగ్లండ్ పర్యటనలో మూడే టెస్టులు ఆడిన బుమ్రా ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. అక్టోబర్ %-% నవంబర్‌లో భారత జట్టు సొంతగడ్డపై వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఆడనుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న టీమిండియాకు ఈ రెండు సిరీస్‌లో విజయం సాధిస్తే టాప్‌లోకి దూసుకెళ్లే అవకాశముంది. సో.. కచ్చితంగా బుమ్రా ఆడితే శుభ్‌మన్ గిల్ సేన ప్రత్యర్థుల భరతం పట్టడం ఖాయం. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ఆసియా కప్ ప్రారంభం కానుంది.

# స్టాక్ మార్కెట్‌లో గర్జన 1095 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్ కారణాలివే



(ఆగస్టు 18న) భారత స్టాక్ మార్కెట్ ఉత్సాహంగా దూసుకెళ్తుంది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ భారీ లాభాలతో కొనసాగుతున్నాయి. రష్యా నుంచి ఆయిల్ సరఫరా ఆందోళనలు తగ్గడం, అలాగే న్యూ ఢిల్లీలో ప్రతిపాదిత జీఎస్టీ సంస్కరణలపై ఆశావాదం ఈ ర్యాలీకి ఊపునిచ్చాయి. దీంతో ఈ ఉదయం మార్కెట్ ఓపెన్ అయిన కాసేపటికే సెన్సెక్స్ 304 పాయింట్లు (0.38%) ఎగసి 80,565 వద్ద, నిఫ్టీ 50 రాకెట్‌లా 132 పాయింట్లు (0.54%) పెరిగి 24,619 ఇంకా పాజిటివ్ దిశగా కొనసాగుతున్నాయి.ఈ క్రమంలోనే ఉదయం 9.38 గంటల నాటికి సెన్సెక్స్ 1095 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 355, బ్యాంక్ నిఫ్టీ 711, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 630 పాయింట్లు లాభపడ్డాయి. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను దక్కించుకున్నారు.సెక్టార్లలో హవాసెక్టోరియల్ ఇండెక్స్‌ల విషయానికొస్తే, ఫార్మా, హెల్త్‌కేర్ సెక్టార్లు మినహా మిగతా అన్ని గ్రీన్ జోన్‌లో ట్రేడ్ అవుతున్నాయి. ఆటో స్టాక్స్ 1.1% లాభంతో దూసుకెళ్లగా, ఫైనాన్షియల్ స్టాక్స్ 0.4% పెరిగాయి. బ్రాడర్ మార్కెట్‌లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.02%, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.85% లాభపడ్డాయి. ఈ లాభాలు చూస్తే చిన్న, మధ్య తరగతి కంపెనీలు కూడా మంచి జోష్‌లో ఉన్నాయని అర్థమవుతోంది. సెన్సెక్స్‌లో లార్సెన్ అండ్ టుబ్రో, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, సన్ ఫార్మా మినహా దాదాపు అన్ని స్టాక్స్ గ్రీన్‌లోనే ట్రేడ్ అవుతున్నాయి.అప్‌గ్రేడ్ గుడ్ న్యూస్భారత ఆర్థిక వ్యవస్థ విషయంలో ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ భారత్‌కు లాంగ్ టర్మ్ సావరిన్ క్రెడిట్ రేటింగ్‌ను - నుంచికి, షార్ట్-టర్మ్ రేటింగ్‌ను %ూ%-3 నుంచి %ూ%-2కి అప్‌గ్రేడ్ చేసింది. దీనిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందిస్తూ ఈ అప్‌గ్రేడ్ భారత ప్రభుత్వం సమర్థవంతమైన ఆర్థిక విధానాలను ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ఆర్థిక నిపుణులు కూడా ఈ రేటింగ్ అప్‌గ్రేడ్‌ను స్వాగతిస్తూ, దీని వెనుక జాగ్రత్తగా రూపొందించిన ఆర్థిక విధానాల ప్రభావం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇన్వెస్టర్లకు అలర్ట్.. మార్కెట్ ట్రెండ్ చూస్తే ఇన్వెస్టర్లకు ఆశావాదం కనిపిస్తోంది. రష్యా-యూఎస్ చర్చలు, జీఎస్టీ సంస్కరణలపై సానుకూల వార్తలు మార్కెట్‌ను బూస్ట్ చేశాయి. కానీ ఫార్మా, హెల్త్‌కేర్ సెక్టార్లు కాస్త వెనుకబడినందున, ఈ సెక్టార్లలో ఇన్వెస్ట్ చేసే వారు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్స్ కూడా మంచి గ్రోత్ చూపిస్తున్నాయి. కాబట్టి రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నవారు వీటిపై ఓ కన్నేయొచ్చు.

# స్వియాటెక్ అలవోకగా చెమటోడ్చి ఫైనల్ చేరిన ఇటలీ కెరటం




వరల్డ్ మూడో సీడ్ ఇగా స్వియాటెక్ కోర్టులో యూఎస్ ఓపెన్ సన్నాహక టోర్నీలో జోరు చూపిస్తోంది. ఈమధ్యే వింబుల్డన్ విజేతగా నిలిచిన ఆమె సిన్సినాటి ఓపెన్ టోర్నమెంట్ ఫైనల్లో అడుగుపెట్టింది. ఉత్కంఠగ సాగిన సెమీఫైనల్లో ఎలీనా రిబాకినాను చిత్తుగా ఓడించింది. రెండో సెమీస్‌లో ఏడోసీడ్ జాస్మిన్ పౌలొని అతికష్టమ్మీద గెలిచింది. తద్వారా రెండోసారి డబ్ల్యూటీఏ 1000 ఫైనల్‌కు దూసుకెళ్లింది.సెమీఫైనల్లో రిబాకినా హెూరాహెూరీగా తలపడ్డారు. తొలిసెట్‌ను 7-5తో గెలుచుకున్న స్వియాటెక్ రెండో సెట్‌లో మరింత దూకుడు కనబరిచింది. రెండో ఫైనలిస్ట్ జాస్మినే పౌలోని (ఇటలీ) మాత్రం చెమటోడ్చాల్సి వచ్చింది. అన్‌సీడెడ్ వెరోనికా కుదెర్మెటోవా ధాటికి రెండో సెట్ కోల్పోయినా.. ఆ తర్వాత పుంజుకొని మూడో సెట్ కైవసం చేసుకుంది. పౌలోని %-% స్వియాటెక్ మ్యాచ్ విషయానికొస్తే.. మెరుగైన రికార్డు ఉంది. ఇప్పటివరకూ ఇరువురు ఐదుసార్లు తలపడగా అన్నింటా విజయం సాధించింది. ఆగస్టు 24నుంచి యూఎస్ ఓపెన్ ప్రారంభం అవుతుంది.

# రెండో రోజు తగ్గిన బంగారం, వెండి ధరలు ఎంతకు చేరాయంటే



దేశంలో గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. అయినప్పటికీ 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర లక్ష రూపాయలకుపైగా ఉంది. ఈ క్రమంలో ఆగస్ట్ 18, 2025న ఉదయం 6.30 గంటల నాటికి గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,01,170కి చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,740 స్థాయిలో ఉంది.నిన్నటి ధరలతో పోలిస్తే బంగారం ధరలు స్వల్పంగా రూ. 10 తగ్గాయి. అదే సమయంలో వెండి ధర కిలోకు రూ.100 తగ్గి, రూ. 1,16,100 వద్ద ఉంది. అయితే, ఇతర ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనేది ఇక్కడ తెలుసుకుందాం.ఇతర నగరాల్లో బంగారం, వెండి ధరలుమరోవైపు హైదరాబాద్, విజయవాడ, చెన్నైలలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,170గా ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 92,740గా ఉంది. వెండి ధర కిలోగ్రాముకు రూ. 1,26,100గా నమోదైంది. ఇది ఢిల్లీలో (రూ. 1,16,100) కంటే అధికం. ముంబై, బెంగళూరు, కోల్‌కతా, పాట్నాలలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,170, 22 క్యారెట్ల బంగారం రూ. 92,940గా ఉంది. వెండి ధర రూ. 1,16,900 వద్ద ఉంది. ఈ ధరల వ్యత్యాసాలకు స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు, డిమాండ్ వంటి అంశాలు కారణమని నిపుణులు చెబుతున్నారు.ధరల తగ్గుదలకు కారణాలుబంగారం, వెండి ధరల తగ్గుదలకు అనేక అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలపడటం వల్ల బంగారం ధరలపై ఒత్తిడి పెరిగింది. డాలర్ బలంగా ఉన్నప్పుడు, బంగారం కొనుగోలు ఖర్చు ఎక్కువ అవుతుంది. దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. ఫలితంగా, బంగారం ధరలు తగ్గుముఖం పడతాయి. ఇటీవలి కాలంలో బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. దీనివల్ల పెట్టుబడిదారులు తమ లాభాలను కాపాడుకోవడానికి బంగారం అమ్మకాలవైపు మొగ్గు చూపారు. ఈ అమ్మకాల ఒత్తిడి ధరల తగ్గుదలకు దారితీసింది. ఇదే సమయంలో వెండి ధరలు కూడా క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి.

# ధోని వల్లే నా కెరీర్ ముగిసింది గెలిపించినా జట్టు నుంచి తీసేశారు



భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఇప్పుడు తన రికార్డుల వల్ల కాకుండా, మాజీ ఆటగాళ్ల ఆరోపణలతో వార్తల్లో నిలుస్తున్నారు. ధోనీ వల్లే తమ కెరీర్‌లు ముగిసిపోయాయని కొందరు ఆటగాళ్లు ఆరోపిస్తున్నారు. ఇటీవల, భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 2008లో ధోనీ తనను జట్టు నుంచి తప్పించడంతో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అవ్వాలని అనుకున్నానని వెల్లడించారు. ఇప్పుడు మరో ఆటగాడు కూడా ధోనీపై ఇదే విధమైన ఆరోపణలు చేశారు. ఆ ఆటగాడు మరెవరో కాదు, మాజీ పేసర్ ఇర్ఫాన్ పఠాన్ మాజీ భారత పేసర్ ఇర్ఫాన్ పఠాన్ ఇటీవల, శ్రీలంకలో తాము ఒక మ్యాచ్ గెలిపించిన తర్వాత కూడా తనను జట్టు నుండి ఎలా తొలగించారో వెల్లడించారు. "నా బ్రదర్ యూసుఫ్ పఠాన్, నేను శ్రీలంకలో ఆ మ్యాచ్ గెలిపించాం. ఆ మ్యాచ్‌లో చివరి 27-28 బంతుల్లో 60 పరుగులు కావాల్సి ఉండగా, మేము గెలిచాం. ఏ ఇతర ఆటగాడు ఇలా చేసి ఉన్నా, అతను ఏడాది పాటు జట్టుకు దూరం అయ్యేవాడు కాదు" అని ఇర్ఫాన్ అన్నారు.

# ట్రైన్ టికెట్ క్యాన్సిల్ చేస్తే ఎంత డబ్బు వాపస్ వస్తుందో తెలుసా




పండుగలు, వివాహాల సీజన్ వచ్చిందంటే చాలు. రైళ్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడిపోతుంటాయి. రైళ్ల టికెట్లకు డిమాండ్ విపరీతంగా పెరిగిపోతుంది. అందుకే చాలామంది ముందుగానే ప్రయాణానికి టికెట్ బుక్ చేసుకుంటారు. అయితే అనుకోని పరిస్థితుల్లో ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సిన అవసరం తలెత్తుతుంది. అలాంటి సందర్భాల్లో టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు ఎంత ఉంటాయో ముందే తెలుసుకోవడం అవసరం. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ నిబంధనల ప్రకారం, టికెట్ రద్దు చేసే సమయం, తరగతిని బట్టి ఛార్జీలు మారుతూ ఉంటాయి. ప్రత్యేకంగా తరగతులపై జీఎస్టీ అదనంగా వసూలు చేస్తారు.

# అలుపెరగని రవితేజం



అగ్రహీరో రవితేజ తాజా సినిమా 'మాస్ జాతర' త్వరలో విడుదల కానుంది. ప్రస్తుతం ఆయన కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ను చేస్తున్నారు. ఈ ఏడాది చివరికల్లా ఆ సినిమా షూటింగ్ పూర్తవుతుందని సమాచారం. ఇదిలావుంటే.. వచ్చే ఏడాది రెండు సినిమాలను రవితేజ లైన్లో పెట్టినట్టు తెలుస్తున్నది. అందులో ఒక చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. నిన్ను కోరి, మజిలీ చిత్రాలతో శివ నిర్వాణ మంచి దర్శకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. విజయ్ దేవరకొండ 'ఖుషి' తర్వాత ఆయన నుంచి సినిమా రాలేదు. ప్రస్తుతం ఆయన రవితేజ కోసం ఓ యాక్షన్ థ్రిల్లర్ కథను సిద్ధం చేశారట. ఈ కథ రవితేజకు కూడా బాగా నచ్చిందట. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు సమాచారం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. దీనితోపాటు 'కలర్‌ఫొటో' దర్శకుడు సందీప్‌రాజ్ కథను కూడా రవితేజ ఓకే చేశారట. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించే ఈ సినిమా వచ్చే ఏడాది మధ్యలో సెట్స్‌కు వెళుతుందని తెలిసింది. మొత్తంగా జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసపెట్టి సినిమాలు చేస్తూ దూసుకెళ్తున్నారు మాస్ మహారాజ్ రవితేజ

# రెండేళ్లలో మెగా హీరోలు 8 ఫ్లాపులు ఇచ్చారా
# బన్నీ ఒక్కడే నిలబడ్డాడు




టాలీవుడ్‌లో మెగా ఫ్యామిలీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా ఫ్యామిలీ నుంచి చిరంజీవి, పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, అల్లు శిరీష్ లాంటి ఎనిమిది మంది హీరోలు ఉన్నారు. వీరి సినిమాలు ప్రతీ ఏడాది ప్రేక్షకుల ముందు వస్తుంటాయి. కానీ, ఇటీవల కాలంలో వీరి సినిమాలు బాక్సాఫీస్ దగ్గర సత్తా చూపలేకపోతున్నాయి. గత రెండు సంవత్సరాల్లో ఈ కుటుంబానికి చెందిన ఎనిమిది సినిమాలు డిజాస్టర్లుగా నిలిచి, దాదాపు రూ.400 కోట్లకు పైగా నష్టాలను తీసుకొచ్చినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అల్లు అర్జున్ మాత్రం పుష్ప 2తో ఇండస్ట్రీ రేంజ్ హిట్‌ను అందుకున్నారు. మిగిలిన మెగా హీరోలతో పోలిస్తే ఆయన సినిమా కమర్షియల్‌గా కూడా భారీ విజయాన్ని సాధించింది. 2023లో చిరంజీవి హీరోగా వచ్చిన భోళా శంకర్ సినిమా ఘోర పరాజయాన్ని చవిచూసింది. మెహర్ రమేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తక్కువ బజ్‌తో వచ్చినా, ఆఖరికి రూ.55 కోట్ల వరకు నష్టం మిగిల్చినట్టు సమాచారం. ఇక పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద అతిపెద్ద డిజాస్టర్‌గా నిలిచి రూ.85 కోట్ల నష్టం మిగిల్చింది. అలాగే, సాయి ధరమ్ తేజ్‌తో కలిసి నటించిన బ్రో చిత్రం కూడా డిజప్పాయింట్ చేసి రూ.40 కోట్ల నష్టాన్ని తీసుకొచ్చింది. పవన్ నుండి రాబోయే ఓజీపై మెగా అభిమానుల ఆశలు పెట్టున్నారు. ఇక శంకర్ దర్శకత్వంలో తెరకెక్కి భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన గేమ్ ఛేంజర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ చిత్రం సంక్రాంతికి విడుదలై భారీ హైప్ మధ్య రిలీజ్ అయినా, చివరకు దాదాపు రూ.100 కోట్ల నష్టాన్ని మిగిల్చింది. వరుణ్ తేజ్ నటించిన గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్, మట్కా..ఈ మూడు సినిమాలూ వరుసగా ఫెయిలయ్యాయి. ఈ మూడు చిత్రాలు కలిపి దాదాపు రూ.80 కోట్ల నష్టాన్ని తెచ్చినట్టు ట్రేడ్ వర్గాల అంచనా. ఉప్పెనతో మంచి హిట్ అందుకున్న వైష్ణవ్ తేజ్, ఆ తర్వాత వచ్చిన సినిమాలతో అదెంతా నిలబెట్టుకోలేకపోయాడు. ఆదికేశవ చిత్రం పెద్దగా ఆడకపోవడంతో దాదాపు రూ.27 కోట్ల నష్టం మిగిలిందని సమాచారం. ఇలా గత రెండు సంవత్సరాల్లో మెగా ఫ్యామిలీ నుండి వచ్చిన ఎనిమిది సినిమాలు డిజాస్టర్‌గా నిలిచి, కలిపి రూ.400 కోట్ల వరకు నష్టాలు తీసుకొచ్చాయని అంటున్నారు. ప్రస్తుతం మెగా అభిమానులంతా మరికొద్ది రోజులలో విడుదల కానున్న ఓజీ, విశ్వంభర, లాంటిసినిమాలపైచాలాహోప్స్ పెట్టుకున్నారు.

# 'మజ్ను' బ్రేక్ ఇచ్చింది 'గీతాంజలి' అలా సెట్ అయింది



జగపతి బాబు వ్యాఖ్యాతగా 'జయమ్ము నిశ్చయమ్మురా' షో చేస్తున్నారు. మొదటి ఎపిసోడ్‌కి నాగార్జున అతిథిగా హాజరయ్యారు. కెరీర్ బిగినింగ్ జ్ఞాపకాలను సరదా షేర్ చేశారు. నాగార్జున, జగపతి బాబు తమ మధ్య అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తాను నటుడిగా మారేందుకు నాగార్జున ప్రోత్సాహం కారణమని జగపతిబాబు చెప్పారు. ఈ ఎపిసోడ్ 'జీ 5' ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అలాగే గీతాంజలి సినిమా ఎలా సెట్ అయిందనేది చెప్పుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ 'నేను నటించిన మొదటి సినిమాను 'నాగేశ్వరావుగారి అబ్బాయి' అని ప్రేక్షకులు చూశారు. కొందరు మెచ్చుకున్నారు. మరికొందరు విమర్శించారు. ఇంకొందరికి నేను నచ్చలేదు. తర్వాత సినిమాలు చేయమంటున్నారు కదా అని ఓ అరడజను సినిమాలు చేశా. అలా వచ్చిన సినిమాల్లో 'మజ్ను' బ్రేక్ ఇచ్చింది. 'నాగార్జునలో నటుడు ఉన్నాడు' అని ప్రేక్షకులకు నమ్మకం కలిగించిన చిత్రమది. కమర్షియల్ చిత్రాల్లో 'ఆఖరి పోరాటం' సక్సెస్ అయింది. రాఘవేంద్రరావు, హీరోయిన్ శ్రీదేవి వల్లే అది కుదిరింది. ఆ సినిమాలో నేనొక బొమ్మలా ఉన్నానంతే. నాకు నచ్చిందే చేయాలని ఫిక్స్ అయిపోయా. మణిరత్నం దర్శకత్వం వహించిన 'మౌనరాగం' బాగా నచ్చింది. ఆయన తెరకెక్కించే సున్నితమైన కథలకు సరిపోతానని నాకు అనిపించింది. ఆయన వాకింగ్‌కు వెళ్లే పార్క్ వివరాలు తెలుసుకుని, నెలపాటు ఆయన వెంటపడ్డా. పది నిమిషాలు కలిసి నడిచిన తర్వాత ఆయన టెన్నిస్ ఆడేందుకు వెళ్లిపోయేవారు. చివరకు ఏదోలా ఒప్పించా. అలా గీతాంజలి సినిమా కుదిరింది. ఆయన తమిళంలో ఆ సినిమా తీయాలనుకున్నారు. తెలుగులో తీసి, మార్కెట్ పెంచుకోండని ఆయనకు చెప్పా. మేం అనుకున్నట్లుగానే ఆ సినిమా హిట్ అయింది. ఆయనకు టాలీవుడ్‌లో క్రేజ్ దక్కింది' అని నాగార్జున చెప్పారు.

# అర్జున్ చక్రవర్తి విన్యాసాలు




విజయ రామరాజు టైటిల్‌రోల్ చేసిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకుడు. శ్రీని గుబ్బల నిర్మాత. విడుదలకు ముందే 46 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఆదివారం 'అర్జున్ చక్రవర్తి' యాంథమ్‌ని మేకర్స్ విడుదల చేశారు. విక్రాంత్ రుద్రా రాసిన ఈ పాటను విఘ్నేష్ భాస్కరన్ స్వరపరిచారు. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్, విఘ్నేష్ పాయ్ కలిసి ఆలపించారు. విజయరామరాజు ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవుతున్న విజువల్స్, వండర్‌ఫుల్ లొకేషన్స్ ఈ పాటలో చూడొచ్చు. హర్షరోషన్, అజయ్, అజయ్‌ఘోష్, దయానంద్‌రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీష్ చీకాటి.

# కేక పెట్టించిన కృతి పాప బేబమ్మ
# అందాలతో అదరగొట్టిందిగా



కృతి శెట్టి తెలుగు, తమిళ సినిమాల్లో పని చేస్తూ బిజీగా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్. చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించిందిఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. కృతిశెట్టికి 2021లో వచ్చిన తెలుగు చిత్రం ఉప్పెనతో గుర్తింపు లభించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి విజయం సాధించింది. బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కిన ఉప్పెన సినిమా భారీ విజయాన్ని అందుకుంది. అలాగే ఈ సినిమాలో కృతిశెట్టి నటనకు ప్రశంసలు అందాయి. ఆ తర్వాత ఆమె శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు వంటి చిత్రాల్లో నటించి వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించింది. అయితే, ఆ తర్వాత ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ, మనమే వంటి కొన్ని చిత్రాలు కమర్షియల్ గా నిరాశపరిచాయి. దీంతో తెలుగులో కృతిశెట్టికి అవకాశాలు తగ్గాయి ప్రస్తుతం ఈ చిన్నది తమిళ సినిమాలపై దృష్టి సారించింది. మూడు తమిళ ప్రాజెక్టుల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఈ చిన్నది ప్రదీప్ రంగనాథ్ సరసన ఓ సినిమాలో నటిస్తుంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాకు విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇక కృతిశెట్టి సినిమాల స్పీడ్ తగ్గించేసింది. కెరీర్ బిగినింగ్ లో వరుస సినిమా ఆఫర్స్ అందుకున్న ఈ చిన్నది. ఆతర్వాత ఆఫర్స్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. ఉప్పెన సినిమా, బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ సినిమా తర్వాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. ప్రస్తుతం సినిమాలతో కంటే సోషల్ మీడియాతో బిజీగా మారిపోయింది ఈ చిన్నది.

# రాజాసాబ్ కోసం నిధి ప్రార్థన



సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో ప్రభాస్ 'ది రాజాసాబ్' ముందు వరుసలో ఉంటుంది. మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా అద్భుతం త్వరలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్న విషయం తెలిసిందే. నిధి అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆమె పాత్రకు చెందిన స్పెషల్ పోస్టర్‌ని మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో దేవుడ్ని ప్రార్థిస్తున్న నిధి అగర్వాల్‌ని చూడొచ్చు. కొద్ది రోజులక్రితం విడుదల చేసిన 'ది రాజాసాబ్' టీజర్‌లోనూ నిధి అగర్వాల్ సందడి చేశారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్ అందంతోపాటు అభినయంతో కూడా ఆకట్టుకుంటుందని మేకర్స్ చెబుతున్నారు. సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ పళని, సంగీతం: తమన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: టీజీ కృతిప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల.

# బిగ్ బాస్ అగ్ని పరీక్ష ప్రోమోతో మరింత పెరిగిన అంచనాలు.




పాశ్చాత్య దేశాల్లో బిగ్ బ్రదర్‌గా ప్రారంభమైన రియాలిటీ షో, భారత్‌లో బిగ్ బాస్‌గా మారి దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనేక భాషల్లో ఈ షోకి దాదాపు పర్మినెంట్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. తెలుగు వర్షన్‌కు కూడా అదే స్థాయిలో ఆదరణ లభించడంతో, సెప్టెంబర్ 5 నుంచి బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 మొదలవుతోంది. హోస్ట్‌గా నాగార్జున మరోసారి మాస్ ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే ఇప్పటి వరకూ సెలబ్రిటీలే హౌస్‌లోకి అడుగుపెట్టేవారు. కానీ గత కొన్ని సీజన్లుగా సామాన్యులకు కూడా అవకాశం ఇస్తూ, టీఆర్పీ రేటింగ్స్‌ను పెంచేందుకు నిర్వాహకులు కొత్త స్ట్రాటజీకి తెర తీశారు. ఈసారి ఏకంగా ఐదుగురు సామాన్యులు హౌస్‌లోకి వెళ్లేందుకు ఎంపిక కానుండటంతో ప్రేక్షకుల ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలో బిగ్ బాస్ అగ్నిపరీక్ష పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు. ఆగస్టు 22 నుంచి ప్రసారం కానున్న ఈ ప్రీ-షోలో 40 మంది సామాన్యులు పాల్గొనబోతున్నారు. ఇప్పటికే 100లకు పైగా అప్లికేషన్లు వచ్చాయి. వాటిలో నేరుగా, ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు, వీడియో కాల్స్ ఆధారంగా 40 మందిని ఎంపిక చేశారు. ఈ అగ్నిపరీక్షలో టాస్కుల ద్వారా వారు తమ టాలెంట్‌ను ప్రూవ్ చేయాల్సి ఉంటుంది. చివరికి 15 మందిని షార్ట్‌లిస్ట్ చేసి, ఆపై మరోసారి స్క్రీనింగ్ చేసి చివరికి 5 మందిని హౌస్‌లోకి పంపించనున్నారు. ఈ కార్యక్రమానికి జడ్జెస్‌గా బిగ్ బాస్ మాజీ కంటెస్టెంట్లు బిందు మాధవి, నవదీప్ , అభిజీత్ వ్యవహరిస్తుండగా, యాంకర్‌గా శ్రీముఖి కనిపించనున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794